DATE: 28-04-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial



# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక
ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు
prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 26
పేజీలు - 08
వెల: రూ 5/-

బుధవారం 28 ఏప్రిల్, 2022



కేసీఆర్ లాంటి టార్చ్ బేరర్ ఈ దేశానికి అవసరం
తెలంగాణ అభివృద్ధి జరిగినప్పుడు దేశంలో ఎందుకు జరగదు
2లో



తెలంగాణలో ఎగిరిన గులాబీ జెండాలు
ఊరూరా పార్టీ జెండా ఆవిష్కరణలు
2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,




## వ్యాట్ తగ్గించాలన్న ప్రధాని వ్యాఖ్యలు

### భగ్గుమన్న కాంగ్రెస్, తదితర పక్షాలు

### మోడీ తీరును ఘాటుగా విమర్శించిన నేతలు

**న్యూఢిల్లీ,ఏప్రిల్27:** పెట్రోధరలు తగ్గేందుకు ఆయా రాష్ట్రాలు వ్యాట్‌ను తగ్గించాలన్న ప్రధాని మోడీ వ్యాఖ్యలపై విపక్షాలు మండిపడ్డాయి. మోడీ ప్రభుత్వం భారీగా పెంచిన ఎక్సైజ్ డ్యూటీ సంగతేంటని కాంగ్రెస్ సూటిగా ప్రశ్నించింది. మహారాష్ట్ర నుంచి కేంద్రానికి అధిక ఆదాయం వస్తుందని, అయినా ప్రభుత్వం సవతి తల్లి ప్రేమను చూపుతోందని సీఎం ఉద్ధవ్ ఠాక్రే దుయ్యబట్టారు. తృణమూల్ కాంగ్రెస్ కూడా ప్రధాని వ్యాఖ్యలను తప్పుబట్టింది. దేశ ప్రజలపై పెట్రోల్, డీజిల్ ధరల భారం తగ్గించేందుకు కేంద్రం గత నవంబర్లో ఎక్సైజ్ పన్ను తగ్గించింది. సుంకాలను తగ్గించాలని రాష్ట్రాలను కోరింది. ఆ తర్వాత కొన్ని రాష్ట్రాలు పన్ను తగ్గించాయి. మహారాష్ట్ర, బంగాల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, ఝార్ఖండ్‌లు ఏవో కారణాల వల్ల పన్ను తగ్గించ లేదు. దీనివల్ల వారికి ఎంత ఆదాయం సమకూరిం దనే విషయాల - మిగతా 2లో

## చైనాలో బర్డ్ ఫ్లూ కలకలం..

### 4 ఏండ్ల చిన్నారికి సోకిన వైరస్

**బీజింగ్,ఏప్రిల్ 27 :** చైనాలో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తున్నది. బర్డ్ ఫ్లూకి చెందిన హెచ్3ఎన్8 రకం లక్షణాలను మనుషుల్లో గుర్తించారు. ఇలా వైరస్ మానవులకు సంక్రమించడం చైనాలో ఇదే మొదటిసారి. దేశంలోని హెనాన్ ప్రావిన్స్‌లో నాలుగేండ్ల బాలుడికి బర్డ్ ఫ్లూ వైరస్ సోకిందని చైనా నేషనల్ హెల్త్ కమిషన్ ప్రకటించింది. అతడు జర్వంతోపాటు ఇతర లక్షణాలతో బాధపడు తున్నాని అధికారులు - మిగతా 2లో

### తమిళనాడులో

## ఘోర ప్రమాదం

### రథోత్సవం సందర్భంగా హైటెన్షన్ వైర్లు తాకి షాక్

- రథం లాగుతున్న 11మంది అక్కడిక్కడే దుర్మరణం
- మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్టు గుర్తింపు
- వెంటనే సహాయక చర్యలు చేపట్టిన పోలీసులు



**చెన్నై,ఏప్రిల్27:** తమిళనాడులోని ఘోర ప్రమాదం జరిగింది. తమిళనాడు రాష్ట్రంలో జరిగిన రథోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది.తంజావూరు జిల్లా కలిమేడులో ఆలయ ఉత్సవాల సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం జరిగిన రథోత్సవంలో ఆలయ రథానికి హైటెన్షన్ కరెంటు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురై 11 మంది మరణించగా, మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. మరణించిన వారిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మంగళవారం రాత్రి 94వ అప్పర్ గురుపూజై (అయ్యప స్వామి పండుగ) జరుపుకున్నారు.ప్రతి ఏడాది జరిగే ఈ కార్యక్రమంలో - మిగతా 2లో




# ప్రజానుకూల ఫ్రంట్

## దేశం బాగు కోసం ఒక ప్రాసెస్ జరగాలి

- దేశానికి కావాల్సింది ప్రత్యామ్నాయ ఎజెండా
- దేశానికి రాజకీయ ఫ్రంట్‌ల అవసరం లేదు
- ఆర్థికశక్తిగా ఎదిగే వనరులను భారత్ కలిగి ఉంది
- దేశాన్ని గొప్పగా తీర్చిదిద్దే ప్రత్యామ్నాయ ఎజెండా కావాలి
- నూతన వ్యవసాయ, ఆర్థిక, పారిశ్రామిక విధానం రావాలి
- తెలంగాణ అందుకు ప్రత్యామ్నాయ వేదిక కావాలి
- వనరులను ఉపయోగించుకునే సత్తా కావాలి
- తెలంగాణ తరహాలో దేశానికి పాలన అందాలి
- అవినీతి రహితంగా తెలంగాణ పాలన
- కర్నాటక తరహాలో అవినీతికి మంత్రులు దూరం
- దేశానికి రోల్‌మోడల్‌గా తెలంగాణ పాలన
- చుట్టూ చీకట్లు ఉన్నా మణిద్వీపంలా తెలంగాణ
- దేశంలో అనేక రాష్ట్రాల్లో నేటికీ చీకట్లు తప్పడం లేదు
- కేంద్ర ప్రభుత్వం నిర్వాకం వల్లనే విద్యుత్ సమస్యలు
- స్థాపిత విద్యుత్ శక్తి సామర్థ్యం.. 4,01,035 మెగావాట్లు
- అందుబాటులో ఉన్న వినయోగించుకోలేని దైన్యం
- నీటి వనరులను ఉపయోగించుకోలేని దౌర్భాగ్యం
- జీవనదులు ఉన్నా రాష్ట్రాల మధ్య కొట్లాటలు
- తాగునీటి సమస్యలపై దృష్టి లేని కేంద్ర పాలకులు
- ప్లీనరీ వేదికగా రాజకీయ మార్పునకు కేసీఆర్ పిలుపు
- ప్లీనరీ వేదిక వద్ద జెండా ఆవిష్కరించిన కేసీఆర్



**హైదరాబాద్,ఏప్రిల్27:** ఈ దేశానికి కావాల్సింది రావాల్సింది రాజకీయ ఫ్రంట్‌లు కాదని... ఇవేం సాధించలేవని, ఇవాళ దేశానికి కావాల్సింది ప్రత్యామ్నాయ ఎజెండా అని టిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ అన్నారు. ఒక అద్భుతమై ప్రగతి పథంలో తీసుకెళ్లే ఎజెండా కావాలి. ఆ సిద్ధాంతానికి ప్రతిపాదిక పడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. టీఆర్ఎస్ పార్టీ ప్లీనరీ ప్రాంగణానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అనుకున్న సమయానికే చేరుకున్నారు. ప్లీనరీ సభా వేదిక వద్ద ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ పార్టీ జెండాను సీఎం కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు మహమూద్ అలీ, హరీశ్‌రావు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, గువ్వల బాలరాజు, బాల్క సుమన్‌తో - మిగతా 5లో

దేశంలో ఏ పరిస్థితి చూసినా బాగాలేదు. దేశానికి ప్రత్యామ్నాయ ప్రజల అజెండా కావాలి. దేశ ఆర్థిక వ్యవస్థ, యువతకు ఉద్యోగాల గురించి భాజపా ఆలోచించిందా?విద్వేషాలు, ఉద్వేగాలు రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకుంటోంది. 8 ఏళ్ల పాలనలో ప్రధాని మోదీ దేశానికి ఏం చేశారు? జీడీపీ, ఆర్థిక వ్యవస్థ దారుణంగా క్షీణించింది. ద్రవ్యోల్బణం మాత్రం బాగా పెరిగింది. ప్రసంగాల జోరు.. అబద్ధాల హోరు తప్ప మోదీ పాలనలో ఏమీ లేదు. యువకులను రెచ్చగొట్టి కల్లోలం సృష్టించడమే భాజపా వ్యూహం. ఒకసారి విధ్వంసం చెలరేగితే దీర్ఘకాలం నష్టపోవాల్సి వస్తుంది. దేశంలో ఘర్షణలు జరిగితే పెట్టుబడులు, కంపెనీలు రావు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం, స్ఫూర్తి బతికే ఉన్నాయి. ప్రజలు కళ్లు మూసుకోలేదు. తస్మాత్ జాగ్రత్త ప్రధాని నరేంద్రమోదీ గారు.. మీ ఆటలు ఇకపై సాగవు. ఈ దేశంలో తెలంగాణ రాష్ట్రం ఒక భాగం కాబట్టి మనవంతు పాత్రను ఉజ్వలంగా పోషిద్దాం. నూటికి నూరు శాతం భగవంతుడు నాకిచ్చిన సర్వశక్తులొడ్డి ముందుకెళ్తాను. అందుకు చేయాల్సిన ప్రతి పనిని చిత్తశుద్ధితో చేస్తాను

### సమావేశమైన

## గోదావరి యాజమాన్య బోర్డు

### ప్రాజెక్టుల డీపీఆర్‌లపై ప్రధాన చర్చ


2లో

## ప్రజానాడి




### టిఆర్ఎస్ ఆవిర్భావంతో తెలంగాణకు దిక్సూచి

**పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపిన కవిత**

హైదరాబాద్,ఏప్రిల్27: తెలంగాణ రాష్ట్ర సమితి 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హార్థిక - మిగతా 5లో

## రేషన్ కార్డులు ఎలా తొలగిస్తారు?

కంప్యూటర్ వివరాల ఆధారంగా తొలగిస్తారా

క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన చేయకుండానే తొలగింపా!

తెలంగాణలో రేషన్ కార్డుల ఏరివేతపై సుప్రీం ఆగ్రహం!

**హైదరాబాద్,ఏప్రిల్27:** తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులు ఏరివేతపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 19లక్షలకు పైగా రేషన్ కార్డులను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడంపై సీరియస్ అయ్యింది. రాష్ట్రంలో రేషన్ కార్డుల రద్దుపై దాఖలైన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం విచారణ జరిపింది. క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన చేయకుండా రేషన్ కార్డులను ఎలా తొలగిస్తారని - మిగతా 2లో



# వ్యాట్ తగ్గించాలన్న ప్రధాని వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి..

జోలికి వెళ్లను. కానీ దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నవంబర్‌లో తగ్గించాల్సిన పన్ను ఇప్పటికైనా తగ్గించి ప్రజలకు ప్రయోజనం కలిగించండని ప్రధాని అన్నారు. భాజపా పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, గుజరాత్ ప్రభుత్వాలు.. వరుసగా రూ. 5000, 4000 కోట్ల చొప్పున ఆదాయం కోల్పోయినా ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో వ్యాట్ తగ్గించాయని మోదీ ప్రస్తావించారు. ఈ నేపథ్యంలోనే మోదీ వ్యాఖ్యలపై పలు ప్రతిపక్ష పార్టీలు, భాజపాయేతర ప్రభుత్వాలు స్పందించాయి. పెట్రోల్, డీజిల్‌పై వ్యాట్ తగ్గించకపోవడాన్ని ప్రధాని మోదీ తప్పుబట్టడంపై కాంగ్రెస్ తీవ్రంగా మండిపడింది. గత యూపీఏ ప్రభుత్వంతో పోలిస్తే కేంద్రం భారీగా పెంచిన ఎక్సైజ్ డ్యూటీ సంగతేంటని పార్టీ అధికార ప్రతినిధి సుర్జేవాలా ప్రశ్నించారు. మోదీ, కేంద్రాన్ని విమర్శిస్తూ వరుస ట్వీట్లు చేశారు. ఎక్సైజ్ సుంకాలతోనే కేంద్రం.. రూ. 27 లక్షల కోట్లు వెనకేసుకుందని దుయ్యబట్టారు. ఇంధన ధరలను అదుపు చేయలేకనే ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై మోదీ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని తృణమూల్ మండిపడింది.

# రేషన్ కార్డులు ఎలా తొలగిస్తారు?

మొదటిపేజీ తరువాయి..

సుప్రీం కోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. తెలంగాణాలో రేషన్ కార్డుల రద్దుపై సుప్రీంకోర్టులో దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ ఎల్.నాగేశ్వరావు, జస్టిస్ బి.ఆర్. గవాయ్‌ల నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. తెలంగాణలో 19 లక్షలకుపైగా రేషన్ కార్డులను రద్దు చేయడంపై సుప్రీం ఆగ్రహం వ్యక్తం చేసింది. క్షేత్రస్థాయిలో సరైన పరిశీలన చేయకుండా లక్షల సంఖ్యలో రేషన్ కార్డులు ఎలా తొలగిస్తారని ధర్మాసనం ప్రశ్నించింది. 2016 మార్గదర్శకాలతో క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలన జరపాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండా కంప్యూటర్‌లో పొందుపరిచిన వివరాల ఆధారంగానే రేషన్ కార్డులను ఎలా రద్దు చేస్తారని తెలంగాణ ప్రభుత్వంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో లక్షల రేషన్ కార్డుల రద్దుకు ఎలాంటి ప్రమాణాలు పాటించారో పేర్కొంటూ అఫిడవిట్ సమర్పించాలని తెలిపింది. తదుపరి విచారణను ధర్మాసనం మూడు వారాలకు వాయిదా వేసింది.

# చైనాలో బర్డ్ ఫ్లూ కలకలం..

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు.అయితే బాధితునితో ఉన్నవారికి ఆ వైరస్ సోకలేదని తెలిపారు. అదేశంగా ఇది ప్రజల్లో వ్యాప్తి చెందే అవకాశం తక్కువగా ఉ ఒదని స్పష్టం చేశారు. బాధితుని ఇంట్లో పెంపుడు కోళ్లు, కాకులు ఉ



న్నాయని.. వాటివల్లే 8 వేరియంట్ అతనికి సోకిందని చెప్పారు.కాగా, ఇప్పటివరకు ప్రపంచంలో మరెక్కడా గుర్రాలు, కుక్కలు, పక్షులు, సీల్స్‌లో 8 వేరియంటును గుర్తించలేదని ఎన్‌హెచ్‌సీ తెలిపింది. మానవులకు సోకే సామర్థ్యం ఈ వైరస్‌కు ఇంకా రాలేదని ప్రాథమికంగా నిర్ధారించింది.

## తమిళనాడులో
# ఘోర ప్రమాదం

మొదటిపేజీ తరువాయి..

పాల్గొనేందుకు సమీప ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తుంటారు. భక్తులు ఆలయ రథాన్ని ఒక వీధిగుండా లాగుతుండగా విద్యుత్ తీగ చుట్టుకుంది. దీంతో విద్యుదాఘాతానికి గురై రథాన్ని



లాగుతున్నవారు అక్కడికక్కడే మరణించారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. హైటెన్షన్ వైరు తగిలడంతో రథం కూడా పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనపై విచారణకు ఆదేశించామని తిరుచునాపల్లి సెంట్రల్ జోన్ ఐజి వి. బాలకృష్ణన్ తెలిపారు. ఘటనలో గాయపడిన మరికొంత మందిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఆలయ రథం నుంచి 50 మంది వ్యక్తులు దూరంగా ఉ ఒడటంతో భారీ ప్రాణనష్టం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు.

# కేసీఆర్ లాంటి టార్చ్ బేరర్ ఈ దేశానికి అవసరం

- తెలంగాణ అభివృద్ధి జరిగినప్పుడు దేశంలో ఎందుకు జరగదు
- డబుల్ ఇంజిన్ కాదు.. గ్రోత్ ఇంజిన్ కావాలి
- మోడీ పాలనలో విద్వేషం విచ్చుకుంటోంది
- చరిత్ర సృష్టించింది ఎన్టీఆర్.. కేసీఆర్‌లు మాత్రమే
- కేసీఆర్ నాయకత్వం దేశానికి అవసరం
- ప్లీనరీ వేదికగా కేటీఆర్ ఉద్వేగ ప్రసంగం
- ఆత్మనిర్భర్ భారత్ కాదు.. బతుకు దుర్భర్ భారత్
- ఆకలి సూచీల్లో పాక్, బంగ్లా కన్నా వెనకబడ్డాం
- తెలంగాణ సాధించడమే కాదు..అభివృద్ధి చేసి చూపాం
- కేసీఆర్ వల్లనే ఇది సాధ్యమయ్యింది
- అనేక పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలిచాం
- ప్లీనరీ వేదికగా మంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్27: భిన్న మతాలు, భిన్న కులాలు, భిన్న వర్గాలు, భిన్న సంస్కృతుల సమహారంగా భారత్ ఉందని టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అందమైన పూలబోకేలా ఉన్న భారతదేశాన్ని కాపాడాలంటే కేసీఆర్ లాంటి టార్చ్ బేరర్ ఈ దేశానికి అవసరం అన్నారు. కేసీఆర్ భారతదేశ ప్రగతికి బంగారు బాటలు వేయాలని కోరుకుంటున్నానని కేటీఆర్ తెలిపారు. టీఆర్ఎస్ ప్లీనరీ వేదికగా కేటీఆర్ ప్రసంగించారు. సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అని మోదీ గొప్ప ప్రసంగాలు చేస్తారు.. కానీ మోదీ ప్రభుత్వంలో వికాస్ అన్నది వింత పదమైందని కేటీఆర్ విమర్శించారు. విద్వేషమే నాలుగు పాదాల మీద నుడుస్తోంది. సోషల్ మీడియా ద్వారా సోషల్ ఫ్యాబ్రిక్‌ను దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోంది.

తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమం ఏడేండ్లలో



సాధ్యమైనప్పుడు దేశంలో ఎందుకు సాధ్యం కాదని కేటీఆర్ ప్రశ్నించారు. ఉద్వేగాల భారతం కాదు.. ఉద్యోగాల భారతం కావాలి. వ్యవసాయ అనుకూల పథకాలు దేశమంతా అమలు కావాలి. డబుల్ ఇంజిన్ సర్కార్ కాదు.. గ్రోత్ ఇంజిన్ సర్కార్ కావాలి. గోల్‌మాల్ మోడల్, బుల్డోజర్ మోడల్, బిల్డప్ మోడల్ కాదు.. గోల్డెన్ తెలంగాణ మోడల్ దేశానికి పరిచయం కావాలని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక నిర్మాణాత్మకమైన సంస్థలో ఒక కార్యకర్తగా, మీలో ఒకడిగా 75 ఏండ్ల స్వాతంత్ర్యం అనంతరం ఒక సగటు భారతీయుడిగా, ఒక తండ్రిగా భవిష్యత్ తరం గురించి ఆవేదనతో ఆందోళనతో రెండు మాటలు మనవి చేసుకుంటున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ దేశం పేదదేశంగా ఉండాలి. కులపిచ్చి, మతపిచ్చి రేపే సంస్థల ఎజెండా, రెచ్చగొట్టే ఉద్వేగాలకు లోనవుదామా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఒక మతానికి సంబంధించి జరిగిన ఊరేగింపులో ఇంకో మతాన్ని కించపరచమని ఏ దేవుడు చెప్పిండు? నా పేరు చెప్పి కొట్టుకు చావండని ఏ దేవుడు చెప్పిండు? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ నినాదాన్ని సాకారం చేసే నాయకుడిని ఈ దేశం కోరుకుంటోంది..1987లో చైనా, ఇండియా జీడీపీ పరిమాణం ఒక్కటే. కానీ ఈ రోజు మన జీడీపీ 3 ట్రిలియన్ డాలర్లు. చైనా 16 ట్రిలియన్ డాలర్లకు చేరిందన్నారు. యన తలసరి ఆదాయం 1800 డాలర్లు ఉ ఒటే.. చైనా 9 వేల డాలర్లకు ఎగబాకిందని కేటీఆర్ తెలిపారు. మేరా భరత్ మహాన్ అనే నినాదాన్ని సాకారం చేసే నాయకున్ని భారతదేశం కోరుకుంటోంది. ఆ నాయకుడిని తెలంగాణ అందిస్తుందని మనసారా ఆకాంక్షిస్తున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. తెలుగు వారి చరిత్ర తిరిగి చూస్తే ఓ వాస్తవం మన కళ్ల ముందు కనబడుతుంది. దశాబ్దాల చరిత్రలో ఎంతో మంది రాజకీయ పార్టీలు పెట్టినా, ఎన్నో ప్రయత్నాలు చేసినా.. ఇద్దరే మహానుభావులు చరిత్రలో నిలబడిపోయారు. మొదటి వ్యక్తి ఎన్టీఆర్, రెండో వ్యక్తి కేసీఆర్ అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హిస్టరీ క్రియేట్ చేశారు.. కేసీఆర్ హిస్టరీతో పాటు జాగ్రఫీని కూడా క్రియేట్ చేశారని కేటీఆర్ ప్రశంసించారు. అన్ని రాష్ట్రాలకు సీఎంలు ఉంటారు. కానీ మన తెలంగాణకు రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇది గొప్ప విషయమన్నారు. ఆనాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీని కలిసినప్పుడు కేసీఆర్‌ను ఉద్దేశించి ఒక మాట అన్నారు. జీవితంలో చాలా మంది చాలా ప్రయత్నాలు చేస్తారు. లక్ష్యాలు నిర్ణయించుకుంటారు. కానీ లక్ష్యాలను చేరుకోలేకపోతారు. కానీ మీరు ఆ లక్ష్యాన్ని జీవితకాలంలోనే చేరుకున్నారు. మీరు ముఖ్యమంత్రి కూడా అయ్యారు.. మీ జీవితం ధన్యమైపోయిందని ప్రణబ్ ముఖర్జీ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి ఈ రాష్ట్రాన్ని సాధించారు. అలాంటి వ్యక్తికి అవకాశం ఇస్తే ప్రభుత్వం కొలువుదీరింది. ఆ ప్రభుత్వంలో తనకు మంత్రి అవకాశం వచ్చింది. మంత్రిగా నాటి కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీని కూడా ఒకసారి కలిశాం. ఆయన ఒక మాట ఉన్నారు. భారతదేశంలో మంచి ఆందోళనకారులను చూశాం. పరిపాలకులను కూడా చేశాం. కానీ కేసీఆర్ లాంటి రేర్ వ్యక్తిని ఇప్పుడే చూస్తున్నామని జైట్లీ చేసిన వ్యాఖ్యలను కూడా కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణను భారతదేశానికే దిక్సూచిగా మార్చారు సీఎం కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. అవినీతి రహితంగా తెలంగాణ ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ఇవాళ తెలంగాణ ఆచరిస్తున్నది రేపు దేశం మొత్తం ఆచరించక తప్పదు అనే స్థాయికి తెలంగాణ చేరుకుంది. 75 ఏండ్ల స్వాతంత్ర్యంలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు ఆకుపచ్చ రుమాలు మెడలో వేసుకున్నవారే. కానీ కేసీఆర్ సీఎం అయ్యాక రైతుబంధు అనే గొప్ప పథకం ప్రవేశపెట్టారు. మన రైతుబంధు కేంద్రానికి ప్రేరణ అయింది. మిషన్ భగీరథను కేంద్రం కాపీ కొట్టి మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టింది. టీఎస్ ఐపాస్ అనే పథకాన్ని కాపీ కొట్టి సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తున్నారు. ఆరు నెలల్లోనే విద్యుత్ సమస్యను పరిష్కరించారు. తెలంగాణలో మాత్రమే 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. కాలంతో పోటీ పడుతూ ప్రపంచంలోనే అతి పెద్దదైన కాళేశ్వరం ప్రాజెక్టును తక్కువ కాలంలోనే పూర్తి చేశారు. నాలుగు దశాబ్దాల ఫ్లోరోసిస్‌ను.. నాలుగేళ్లలో ఆ సమస్యకు పరిష్కారం చూపారని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. బీజేపీ నేతలు ఆత్మనిర్భర్ భారత్ అంటారనీ.. కానీ బతుకు దుర్భర్ భారత్ అయ్యిందని రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. ఆకలి సూచీల్లో మనం ఎక్కడో ఉన్నామనీ.. పాక్, బంగ్లాదేశ్ మనకన్నా ముందన్నాయనీ.. ఇది బీజేపీ పాలనా తీరని ధ్వజమెత్తారు. బుధవారం టీఆర్ఎస్ ప్లీనరీలో కేంద్ర ప్రభుత్వం సెస్‌ల రూపంలో వసూలు చేసే మొత్తాన్ని డివిజనల్ పూల్‌లోకి తేవాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానే రాదన్న తెలంగాణ సాధించి, దేశంలో ఆదర్శ రాష్ట్రంగా సీఎం కేసీఆర్ నిలపారన్నారు. 14 సంవత్సరాలు పోరాడి ఎత్తిన పిడికిలి దించకుండా రాష్ట్రాన్ని సాధించిన పార్టీ టీఆర్ఎస్ అనీ, దేశంలోనే అతిచిన్న వయసు కలిగిన రాష్ట్రమైనా అన్ని రాష్ట్రాలకు దశ–దిశ చూపిందన్నారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ప్రగతిశీల ఎజెండా దేశానికి అవసరమని, పక్క రాష్ట్రాల నుంచి కేసీఆర్ ఎజెండా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారన్నారు. ర్తి÷తుబంధు, దళితబంధు, ఉచిత కరెంటు, కల్యాణలక్ష్మి, మిషన్ భగీరథ తదితర పథకాలు మకు కావాలని పక్క రాష్ట్ర బీజేపీ నేతలు కోరుతున్నారని, సీఎం ఆలోచనలు, చిన్న పాలసీలు ఎన్నో గుణాత్మక మార్పునకు నాందిపలికాయన్నారు. పల్లె ప్రగతి, పట్టణప్రగతి అద్భుతమైన ఆలోచనతో స్థానిక సంస్థలను బలోపేతం చేసి, నిధులు, విధులు, ఉద్యోగాలు కల్పించి రూ.13వేల కోట్లు ఇస్తే దేశంలో సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద పదికి పది తెలంగా గ్రామాలు మొదటి స్థానంలో ఉన్నాయంటే ఎంత అభివృద్ధి, ఎంత అద్భుత ఫలితాలు సాధించామన్నారు. గ్రామాలు బాగుపడితేనే రాష్ట్రం బాగుపడుతుందని ఆలోచించామన్నారు. కేంద ప్రభుత్వ సిద్ధాంతం ఏంటంటే.. 'కేంద్రం బలంగా ఉండాలి. రాష్ట్రాలు ఆర్థికంగా బలహీనంగా ఉండాలి. రాష్ట్రాలకు అధికారాలను తగ్గించాలి' ఇదే కేంద్రం సిద్ధాంతమన్నారు. రాష్ట్రాలు కేంద్రం చెప్పు చేతల్లో ఉండాలని చేస్తోన్న ప్రయత్నం ఇదని మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వానిది వైఫల్యాల చరిత్ర అనీ, తెలంగాణ ప్రభుత్వానిది సాఫల్యాల చరిత్ర అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 24 గంటల ఉచిత విద్యుత్, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిలో సాధించిన అద్భుత ఫలితాలు, ధరణి పోర్టల్‌తో భూ సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు ప్రారంభించిన సమయంలో కానే కాదనీ, గోదావరి నీళ్లు రావన్నారన్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ పట్టుబట్టి రాత్రింబవళ్లు పని చేస్తే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసుకొని నీళ్లు ఇస్తున్నామని, తెలంగాణ అంతా సస్యశ్యామలమైందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందే 99లక్షల టన్నుల ధాన్యం పండితే ఇప్పుడు 2.50లక్షల టన్నుల దిగుబడి వస్తుందన్నారు. కేంద్రానికి వైఫల్యాల చరిత్ర అని మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం మాటలు మాట్లాడుతుందని, ఏడేళ్లలో దేశ ఆర్థిక వృద్ధి రేటుపడిపోయిందని, ఆ నాడు 8శాతం ఉంటే ఇవాళ 5.7శాతానికి పడిపోయింద న్నారు. బీజేపీ ధరలు పెంచి, మతకల్లోలాలు సృష్టించి ప్రజల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అచ్చేదిన్ అన్నారు.. కానీ ప్రజలకు చచ్చేదిన్ చేశారని ఆరోపించారు. నల్లధనం తెస్తామని చెప్పి.. రైతాంగానికి నల్ల చట్టాలు తెచ్చారని విమర్శించారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని ఊదరగొట్టారనీ.. ఇప్పుడు ఉ ద్యోగాలు ఇవ్వలేదు కానీ.. ఊడగొడుతున్నారని మండిపడ్డారు. కొత్త పరిశ్రమలు తెస్తామని చెప్పి.. ఉన్న వాటిని అమ్ముకుంటున్నారని, బీజేపీ ప్రభుత్వం అమ్మిన ప్రభుత్వరంగ సంస్థల విలువ మూడున్నరలక్షల కోట్లని పేర్కొన్నారు. మోదీ చాయ్ అమ్మిండని.. బుల్లెట్ ట్రైన్లు తెస్తామన్నారని.. కానీ వాస్తవానికి రైళ్లు, రైల్వేస్టేషన్లు జరుగుతున్నదన్నారు. బీజేపీ ప్రభుత్వం రాక ముందు నిరుద్యోగం 4.7 శాతం ఉంటే, ఏడేళ్ల బీజేపీ పాలనలో నిరుద్యోగం 7.11 శాతానికి పెరిగిందన్నారు. పేదల అకౌంట్లలో డబ్బులు వేస్తామన్నారనీ.. జన్‌ధన్ ఖాతాలన్నారని, కానీ రూపాయి పేదలకు ఇవ్వలేదన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తామని చెప్పి ఎరువుల ధరలు, డీజిల్ ధరలు పెంచారన్నారు. ఆదాయం పెరుగలేదని, పెట్టుబడి మాత్రం పెరిగేలా చేశారని విమర్శించారు. రైతుల ఉసురు పోసుకుంటన్నారి, బీజేపీ ప్రభుత్వం కార్మికులకు, ఉ ద్యోగులకు, కర్షకులకు, యువతకు, మహిళలకు, ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు ఏ వర్గానికి ఉపయోగపడిందని ప్రశ్నించారు. సంపద పెంచాలని, పేదలకు పెంచాలన్నది టీఆర్ఎస్ నినాదమన్నారు.

## సమావేశమైన
# గోదావరి యాజమాన్య బోర్డు

### ప్రాజెక్టుల డీపీఆర్‌లపై ప్రధాన చర్చ



హైదరాబాద్,ఏప్రిల్27: గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశం ముగిసింది. జలసౌధలో బోర్డు చైర్మన్ ఎంపీ సింగ్ ఆధ్వర్యంలో జరగ్గా.. తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్‌రావు, ఓఎస్‌డీ దేశ్‌పాండే, ఏపీ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి, ఈఎన్సీ నారాయణరెడ్డితో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గెజిట్ నోటిఫికేషన్ అమలు, బోర్డు నిర్వహణ, ప్రాజెక్టుల డీపీఆర్‌లపై తదితర అంశాలపై చర్చించారు. సమావేశం అనంతరం తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రజత్‌కుమార్ మాట్లాడారు. చనకా, కొరాటా, చౌటుపల్లి హన్మంతురెడ్డి డీపీఆర్‌లపై చర్చించినట్లు పేర్కొన్నారు. చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలపై డీపీఆర్‌పై చర్చించామని, ఏపీకి చెందిన వెంకటనగరం పంప్‌హౌస్ డీపీఆర్, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు డీపీఆర్‌పై చర్చ జరిగిందన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించి అన్ని అనుమతులున్నాయని, ఇవాళ్టి సమావేశంలో ఏపీ నుంచి అభ్యరంతరం పెట్టారని పేర్కొన్నారు. ఏపీ అభ్యంతరాలను జీఆర్ఎంబీ చైర్మన్ తిరస్కరించారని, గెజిట్ నోటిఫికేషన్‌ను అభ్యయనం చేసి నివేదిక ఇస్తారన్నారు. గోదావరి నీటిని ఏపీ పట్టిసీమ ద్వారా కృష్ణా బేసిన్‌కు మళ్లిస్తోందని, గోదావరి జలాల్లో తెలంగాణకు 45 టీఎంసీల వాటా రావాలన్నారు. సీలేరు ప్రాజెక్టులో తెలంగాణ వాటాపై సైతం చర్చించినట్లు వివరించారు.

# తెలంగాణలో ఎగిరిన గులాబీ జెండాలు

హైదరాబాద్,ఏప్రిల్27: టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణలోని ప్రతి గ్రామంలో టీఆర్ఎస్ జెండాలు రెపరెపలాడాయి. ఈ మేరకు టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటా జెండా పండగ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు వారి వారి నియోజకవర్గాల్లో టీఆర్ఎస్



జెండాలను ఎగురవేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నగరంలోని తెలంగాణ భవన్‌లో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 40 అడుగుల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. టీఆర్ఎస్ 21వ వార్షికోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు, సభ్యులకు మంత్రి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి మన నాయకుడు కేసీఆర్ రెండు దశాబ్దాల క్రితం టీఆర్ఎస్‌ను ఏర్పాటు చేశారు. ఉద్యమం నుంచి పాలన వరకు ఈ స్ఫూర్తిదాయక ప్రయాణంలో భాగస్వామ్యం కావడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి టీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రాణాలను పణంగాపెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్.. ఇప్పుడు రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని చెప్పారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ అభివృద్ధిలో ముందంజలో నిలిపారని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. 80 వేల ఉద్యోగాలు ఒకేసారి ప్రకటించడం దేశ చరిత్రలో మొదటిసారి అని పేర్కొన్నారు. . టీఆర్ఎస్ ప్లీనరీ సందర్భంగా హైదరాబాద్ నగరం గులాబీమయంగా తయారైంది. రోడ్డుపొడవునా స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. 60 లక్షలకు పైగా కార్యకర్తలున్న టీఆర్ఎస్ పార్టీ కేవలం మూడు వేల మంది ముఖ్యులతో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. బుధవారం ఉదయం 10 గంటల కల్లా టీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్లీనరీకి చేరుకున్నారు. మొత్తంగా 6 వేల మందికి సరిపడా ఏర్పాట్లతో ఇప్పటికే హైటెక్స్ ప్రాంగణం సిద్ధమైంది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్లీనరీ కొనసాగనుండటంతో వేసవి దృష్ట్యా 50 వేల వాటార్ బాటిళ్లతో పాటు ఈసారి ప్రత్యేకంగా అంబలిని అందరికీ అందించేలా టీఆర్ఎస్ నేతలు ఏర్పాట్లు చేశారు. ప్లీనరికీ వచ్చేవారికి ఇబ్బంది లేకుండా ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని కేటాయించారు. ముందుగానే అందరికీ పాసులు ఇవ్వడంతో పాస్ ఉన్నవారినే లోపలకు అనుమతించారు.

### సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో టాప్ 10 లో
# కరీంనగర్ జిల్లా మూడు గ్రామాలు



**కరీంనగర్, ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సంసద్ ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో తెలంగాణ రాష్ట్రం నుండి 10 గ్రామాలు ఎంపికైతే కరీంనగర్ జిల్లా నుండి చిగురుమామిడి మండలం కొండాపూర్, వీణవంక మండలం రామకృష్ణపూర్, సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామాలు వరుసగా 2 వ రాంకు, 4 వ రాంకు, 10 వ రాంకు కైవసం చేసుకున్నాయి. ఎంపికైన గ్రామ పంచాయతీ సభ్యులకు కరీంనగర్ అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ శుభాకాంక్షలు తెలిపారు.

# పాము కాటుతో పాడి గేదె మృతి

**అక్కనపేట ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం మల్లంపల్లి గ్రామం లో వేముల రాములు అనే రైతు కు చెందిన పాడి గేదె పాముకాటు తో మృతి



చెందినట్లు సర్పంచ్ మార్క తిరుపతి తెలిపారు. ఎప్పటిలాగే తన పాడిగేదెను వ్యవసాయ బావి వద్ద కట్టేసి ఉంచారు. ఉదయం పాలు పితికేందుకు బావి వద్దకు వెళ్లగా గేదెమృతి చెంది ఉంది నోటి నుంచి నురగలు రావడంతో పాముకాటుతో మృతి చెందినట్లు భావిస్తున్నారు. మృతి చెందిన గేదె విలువ రూ 50 వేల వరకు ఉంటుందని గేదె మృతితో రైతు జీవనో పాధి కోల్పోయాడన్నారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బీజేపీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఈ- శ్రామ్ ప్రత్యేక నమోదు

**కరీంనగర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం 48వ డివిజన్ లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రామ్ పథకంలో అసంఘటిత కార్మికుల ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని కార్పొరేటర్ సెంట్రల్ జోన్ అధ్యక్షులు దుర్శెడ్ అనూప్ కుమార్ ప్రారంభించారు. అనంతరం అనూప్ కుమార్ మాట్లాడుతూ.... ఈ పథకంలో



కూలీలు, ఆటోడ్రైవర్లు, వీధి వ్యాపారులు ఆశ వర్కర్లు, చేనేత కార్మికులు, బండ కార్మికులు, వివిధ ప్రైవేట్ రంగాలలో ఉన్న అసంఘటిత కార్మికులు అర్హులని తెలిపారు అసంఘటిత కార్మికులందరూ ఈ పథకంలో చేరి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో గుండా అరుణ మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ సింధు శర్మ ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచం అందజేసిన జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీంద్ర కుమార్



టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో జరిగిన ప్లీనరీలో ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుతో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణ రావు.

## తెరాస ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రక్త దానం

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** తెరాస పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ%శీ% సందర్భంగా తెరాస విద్యార్థి నాయకులు బోగోజీ. ముకేశ్ ఖన్నా ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెరాస పట్టణ



ఉపాధ్యక్షులు వొళ్ళం మల్లేషం, కార్మిక అధ్యక్షులు శెట్టి శ్రీనివాస్, సంకె మహేష్, ఆడెపు సత్యం, దాసరి సుభాష్, అజ్జు బాయ్, పెండెం గంగాధర్, నరసింహ చారీ, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పాలనకు నూకలు చెల్లాయ్

### టిఆర్ఎస్ ప్రభుత్వానికి కౌంట్ డౌన్ స్టార్ట్



**కరీంనగర్, ఏప్రిల్ 27( ప్రజా మంటలు):** తెలంగాణ ఉద్యమ ఆకాంక్షల కోసం ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి ఇరవై ఒక్క ఏళ్ల లో కల్వకుంట్లచంద్రశేఖర రావు కుటుంబపార్టీగా అవతరించిందని, తెలంగాణ పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ సర్కార్ ఎనిమిదేళ్లలో రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్‌గా తెలంగాణను మార్చారని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మానకొండూరు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.... వందలాది మంది ఆత్మహత్యలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యం ఖునీ అవుతుందని, ప్రజల మానప్రాణాలకు విలువ లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు జీతాలు కూడా సక్రమంగా చెల్లించలేని దౌర్భాగ్య స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ప్రభుత్వ హామీలు సంక్షేమ పథకాలు కొనసాగించడానికి సర్కార్ భూములు అమ్ముకునే దౌర్భాగ్య స్థితిలో ఉండడం దారుణమన్నారు. తెలంగాణలో ప్రజలందరూ తమ వైపే ఉన్నారని చెప్పుకునే కెసిఆర్ కు ప్రశాంత్ కిషోర్ రాజకీయ వ్యూహాలతో అవసరం రావడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, ఎంఐఎం, కమ్యూనిస్టు పార్టీలు, టిడిపి, టిఆర్ఎస్ లు అన్నీ ఒకే గూటి పక్షులని, బీజేపీని ఎదుర్కోవడానికి ఆ పార్టీలన్నీ రాబోయే కాలంలో ఏకం కాబోతున్నాయని చెప్పారు. బీజేపీ పార్టీ తరుపున అన్ని పార్టీలకు గట్టి పోటీ ఇస్తామని హిందువులను కించపరిచే విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# ఎమ్మెస్సార్ సంస్మరణ స్ఫూర్తి సభ

**కరీంనగర్ ఏప్రిల్ 27( ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలోని ఇందిరా గార్డెన్స్ లో మాజీ మంత్రి, స్వర్గీయ యం.ఎస్.ఆర్. సంస్మరణ స్ఫూర్తి సభ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా





అధ్యక్షుడు డా.కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సభకు హాజరైన పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వమే ఎమ్మెస్సార్ విగ్రహం ఏర్పాటు చేయాలని సభాముఖంగా తీర్మానం చేయడం జరిగిందని తెలుపడం జరిగింది. కరీంనగర్ పట్టణంలో ఇప్పటికే విగ్రహం ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ పక్షాన వినతి పత్రం సమర్పించడం జరిగింది అని, కానీ నేటి వరకు అధికారులు ప్రభుత్వం స్పందించలేదని ఇప్పటికైనా వెంటనే, ప్రభుత్వం నగరంలో ఎం. ఎస్.ఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, లేకపోతే స్థలం కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ పక్షాన విగ్రహాన్ని,ఏర్పాటు చేస్తామని అన్నారు, రామడుగు మండలం లోని నారాయణపూర్ జలాశయానికి ఎమ్మెస్సార్ పేరు పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్సార్ కుటుంబ సభ్యులు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు, విజయ రమణారావు, చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేడిపల్లి సత్యం, గజ్వేల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూంకుంట నర్సా రెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బొమ్మ శ్రీరాం చక్రవర్తి, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల కొమరయ్య,కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు,రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైద్యుల అంజన్ కుమార్, సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రావణ్ రావు, పడాల రాహుల్, నాగి శేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, చర్ల పద్మ, పులి ఆంజనేయులు గౌడ్, యం.డి తాజ్, మడుపు మోహన్, మల్యాల సుజిత్ పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాలను
# రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

### సింగిల్విండో ఆధ్వర్యంలో 12 సెంటర్లలో వరి ధాన్యం కొనుగోళ్ళు

**చిగురుమామిడి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సింగిల్విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి తెలిపారు. బుధవారం





చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణ రెడ్డి మాట్లాడుతూ.... రైతుల కష్టించి పండించిన వరి ధాన్యాన్ని, దళార్లకు విక్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర 1960 పొందాలని పిలుపు నిచ్చారు. ఒకే రోజు సహకార సంఘం ఆధ్వర్యంలో 11 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు చైర్మన్ వివరిం చారు. సహకార సంఘం పరిధిలో 12సెంటర్లలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామని, ఆరబోసిన, నాణ్యమైన వరి ధాన్యాన్ని సెంటర్ తీసుకువచ్చి నిర్వాహకులకు సహకరించాలని కోరారు. ఈ యాసంగి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నందుకు కేసీఆర్‌కు, ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం కెసిఆర్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. రైతు బీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తూ రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిరంతరం పని చేస్తున్నా రన్నారు. ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ రైతులను కోరారు. పాస్ బుక్, ఆధార్ కార్డు తప్పనిసరిగా నిర్వాహకులకు అందించాలని, ధాన్యం విక్రయించిన తరువాత ఓటీపీ ఆధారంగా రైతుల అకౌంట్ లో నేరుగా డబ్బులు జమ అవుతాయని రైతులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివెద మహేందర్ రెడ్డి, సర్పంచ్ లు కానుగంటి భూమురెడ్డి, సన్నీల్ల వెంకటేష్, సుద్దాల ప్రవీణ్, చెఫ్యాల మమత, బోయిని శ్రీనివాస్, ముప్పిడి వెంకట నర సింహారెడ్డి, పిట్టల రజిత శ్రీనివాస్, పెద్దపెల్లి భవాని అరుణ్ పటేల్, గోలి బాపు రెడ్డి, ఎంపిటిసి సభ్యులు రావుల రమేష్, మిట్టపల్లి మల్లేశం, పెసరి జమున రాజేశం, మంకు స్వప్న శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ మక్బూల్ పాష, ఆర్ఎస్ఎస్ జిల్లా సభ్యులు సాంబారి కొమురయ్య, కొమ్మెర భూపతిరెడ్డి, ఉపసర్పంచ్ లు కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, రాజయ్య, పోచయ్య, కిషన్ రెడ్డి, సదానందం, ఏఈఓ సాయి కుమార్, సింగిల్ విండో డైరెక్టర్లు ముద్రకొల రాజయ్య, చిట్టుమల్ల శ్రీనివాస్, తాళ్లపల్లి తిరుపతి గౌడ్, కూతురు రవీందర్ రెడ్డి, అందే స్వామి, మాచమళ్ళ లచ్చవ్వ,చాడ శ్రీధర్ రెడ్డి, పేరాల లక్ష్మి, పోతరవేణి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, బండి లక్ష్మి, ఆర్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు తాడ శ్రీనివాస్ రెడ్డి, ఆజేందర్ రెడ్డి, చాడ వేణు, రైతులు సత్యనారాయణ, బోయిని మనోజ్, సుధగోని శ్రీనివాస్, సంఘం సీఈవో కాటము నరసయ్య, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

### సంసద్ ఆదర్శ గ్రామీణ యోజనకు
# మూల రాంపూర్ గ్రామం ఎంపిక

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన లో తెలంగాణ రాష్ట్రంలో పది గ్రామాలను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూల రాంపూర్ గ్రామాన్ని సంసద్ ఆదర్శ గ్రామీణ యోజన లో ఎంపిక చేసినందుకు, ఇబ్రహీంపట్నం మండలం భారతీయ జనతా పార్టీ తరుపున పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కి ధన్యవాదాలు తెలుపుతున్నాము. మరియు ఇట్టి గ్రామాన్ని దత్తత తీసుకుని ఇచ్చిన మాట ప్రకారం మొదటి దశగా 25 లక్షల ను తన ఎంపీ సౌండ్స్ నుండి కేటాయించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము, పై విషయంలో గ్రామ అభివృద్ధి ధైర్యంగా మాకు సహకరించిన బిజెపి కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ జె ఎన్ వెంకట్ గారికి ప్రత్యేక ధన్యవాదములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల శ్రీనివాస్ మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు బట్టు జకరయ్య, కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సుంచు రణధీర్, మండల ఉపాధ్యక్షుడు వై బాలు, తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ ప్లీనరీ, 21 ఆవిర్భావ దినోత్సవ వేడుకల సమావేశానికి హాజరైన తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు రావుల రమేష్ ఆయనతో పాటు వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎలుక ఆంజనేయులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెట్టం రమేష్, మండల యువజన ప్రధాన కార్యదర్శి వంగల శ్రీనివాస్ రెడ్డి.



తెలంగాణ ఉద్యమకారుడు దివంగత కోత్వాల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**కొడిమ్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తిప్పాయిపల్లి, చేప్యాల, అప్పారావుపేట, కోనాపూర్, సూరంపేట,



గంగారం తండా, హిమ్మత్ రావ్ పేట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సింగిల్విండో చైర్మన్ లు మెనేని రాజ నర్సింగరావు, బండ రవీందర్ రెడ్డి, ఫోలు రాజేందర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు పర్లపెల్లి ప్రసాద్, రైతుబంధు మండల అధ్యక్షులు అంకం రాజేశం, ఏపీఎం దేవరాజ్, ఆయా గ్రామాల సర్పంచులు మ్యాకల లత, రాజశేఖర్ రెడ్డి, మల్లేశం, స్వామి రెడ్డి, బొజ్జ నాయక్, ఎంపీటీసీలు, సింధు, మల్లారెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, ఏఈఓ లు శ్రీనివాస్, గ్రీష్మ, సేర్ఫ్ సీసీ లు రాజు, శ్రీనివాస్, వీర కుమార్, వివోఏ లు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో గల్ఫ్ కార్మికుడి మృతి

**కథలాపూర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** బతుకుదెరువు కోసం గల్ఫ్(కువైట్) దేశం వెళ్లిన కథలాపూర్ వాసి గుండెపోటుతో మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం.. కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామానికి చెందిన నక్క చిన్నరవి (43) నిరుపేద కుటుంబం. కుటుంబ జీవనం కోసం ఉపాధి నిమిత్తం కువైట్ వెళ్లాడు. ఈ నెల 23న అక్కడ రవి కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి కార్మికులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. రవి మరణవార్త విన్న కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బుధవారం మృతదేహం స్వగ్రామం చేరడంతో గ్రామంలో కుటుంబసభ్యులు అంత్య క్రియలు నిర్వహించారు. రవి మరణవార్తతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రవికి భార్య పిల్లలు ఉన్నారు.

# రాజారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం

**ధర్మపురి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు సౌళ్ల నరేష్ ఆధ్వర్యంలో రాజారం గ్రామములో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ధర్మపురి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సౌళ్ల బీమాయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మౌనిక, సహకార సంఘం ఉపాధ్యక్షులు



మూల మోహన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు కుక్కల చిన్న గంగారెడ్డి, సౌదం రాజయ్య, సాయిని లక్ష్మి, లచ్చయ్య, కల్లెపు లక్ష్మి మాధవరెడ్డి, తడుక తిరుపతి, వార్డు సభ్యులు నాయకులు మాజీ సర్పంచ్ బుచ్చయ్య, రామన్న, పాల బుచ్చయ్య, రాకేష్, రామన్న, సత్తయ్య, మల్లేష్ రైతులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ భర్తపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి

**రాయికల్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో కొందరు దుండగులు దళిత సర్పంచ్ భర్త అయిన జాన గోపి పై దాడి చేయడాన్ని జగిత్యాల జిల్లా తెలంగాణ మల మహానాడు అధ్యక్షుడు చిత్తారి





ప్రభాకర్ తీవ్రంగా కండించారు. చట్టం ఇంత పకడ్బందీగా అమలవుతున్నప్పటికి ఇప్పటికి దళితులపై దాడులు జరగడం హేయమైన చర్య అని అన్నారు.దాడులకు పాల్పడిన వారిపై చట్ట రీత్యా చర్య తీసుకోవాలని, లేని యెడల ధర్నాలు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్దె శంకరయ్య, డివిజన్ అధ్యక్షుడు పల్లె రమేష్, దళిత సంఘ నాయకులు గంగారెడ్డి, ఉయ్యాల శోభన్, శెంకర్, గంగారెడ్డి లు పాల్గొన్నారు.

# ఉద్యమ దివిటీ .. కెసిఆర్ !

తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలోనూ..సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని పోవడంలోనూ ...దానిని దేశంలోనే ముందు వరసలో నిలబెట్టడంలోనూ టీఆర్ఎస్ దాని అధినేత కెసిఆర్ పోషించిన పాత్ర అన్నది ఓ చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోయింది. సాహసాలు చేయడానికి, పోరాటాలకు బలమైన శరీరం కాదని, బలమైన వ్యూహం చాలు.. బక్కమనిషైనా బ్రహ్మాండాన్ని బద్దలు కొట్టొచ్చని నిరూ పించింది మాత్రం కెసిఆర్ మాత్రమే. కెసిఆర్ అన్న మూడక్షరాలు తెలంగాణ గతిని మార్చాయి. తెలంగాణను ఉన్నతికి చేర్చేలా చేసింది. ఒక్క నిరంతర విద్యుత్ చాలు..కెసిఆర్ ఎంతటి దూరదృష్టితో ఉన్నారో తెలుసు కోవడానికి. విద్యుత్ అన్నది మొత్తం తెలంగాణ అభివృద్ధిని మార్చేసింది. పరిశ్రమల వాళ్లు కంటినిండా నిద్ర పోతున్నారు. నిజానికి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సంకల్పించిన సమయంలో ఆయన ఎన్నో రాత్రులు...పగళ్లు..ఎందరో మేధావులు.. మరెందరో ఆశాజీవులను కలిసి చేసిన చర్చలు...వ్యూహాలు అనేకానేకం. ఆయనతో కలసి తిరిగిన వారికి మాత్రమే ఆయన ఎంతగా తపస్సు చేశారో ..తపన పడ్డారో తెలుస్తుంది. తెలంగాణ వస్తుందంటావా అన్న ప్రశ్నను వేస్తూ.. దానికి సమాధానాలు వింటూ..చేసిన అనేకా నేక చర్చలు..మేధోమథనం తరవాత..తెలంగాణ వస్తుంది..వచ్చి తీరుతుందన్న ధృఢ సంకల్పంతో బయలు దేరిన మహానాయకుడు మన కెసిఆర్. చీలికలు పేలికలుగా.. ఉన్న తెలంగాణ ఉద్యమ దీప్తిని కొనసాగిస్తున్న వారిని ఓ తాడులా పేని..దానినే ఛర్నాకోలాగా మార్చి చేసిన యుద్ధమే తెలంగాణ ఆవిర్భావం. ఎన్నెన్నో దారుల్లో చీలికలుగా ఉన్న తెలంగాణ నినాద ఉద్యమాలను ఏకం చేసి ముందుకు తీసుకుని వెళ్లడంలో చూపిన దార్శనికత కూడా ఘనత కేసీఆర్‌దే. ఎవరికి వారు గతంలో చెన్నారెడ్డి నుంచి చిన్నారెడ్డి వరకు అన్నరీతిలో ఉన్న తెలంగాణ ఉద్యమా ఆకాంక్షను దివిటెలా మార్చుకుని ముందుకుసాగిన ధీరుడిగా కెసిఆర్ నిలిచాడు. తెలంగాణ ఉద్యమమంటే కేవలం పదవుల కోసం లేదా.. బ్లాక్‌మెయిల్ చేసి పదవులు కొట్టేసేం దుకే అన్న ఆరోపణలను తిప్పికొట్టి అసలుసిసలు తెలంగాణ ఉద్యమాన్ని నిలబెట్టిన ఘనత కూడా కెసిఆర్‌దే. ఆనాడు చెన్నారెడ్డి, చిన్నారెడ్డి, ఇంద్రారెడ్డి ఇలా ఎందరో తెలంగాణ ఉద్యామాన్ని నెత్తికెత్తు కున్నా గమ్యాన్ని ముద్దాడకుండానే కాడిని వదిలేసి పారిపోయారు. అందుకే తెలంగాణ నినాదాం ఎవరు ఎత్తుకున్నా విమర్శలే తప్ప సానుకూలత లేని కాలమది. చంద్రబాబు కొలువులో డిప్యూటి స్పీకర్‌గా ఉంటూ ..పదవిని తృణప్రాయంగా విసిరి అవతల పారేసి వచ్చి..ఎత్తిన జెండాను దించకుండా గమ్యాన్ని ముద్దాడిని మహాయోధుడుగా కెసిఆర్ చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది. ప్రజలు స్వచ్ఛందంగా ఉద్యమిం చే స్థాయికి తెలంగాణ ఉద్యామనికి రూపకల్పన చేసి..విమర్శలనే రాళ్లను పునాదులుగా చేసుకుని తెలంగాణ పోరుగడ్డపై విప్లవశంఖం ఊదిన కెసిఆర్ చరిత్ర అజరామరం. తెలంగాణ ఏర్పడి అప్పుడే 8 ఏళ్లు గడిచాయి. తెలంగాణ ఏర్పడడం..దానికి సారధిగా ఉద్యమనేతే ఉ ఒడడం అన్నది కలసివచ్చింది. సమస్యలు తెలిసిన వారికే పరిష్కారం చూపే అవకాశం ఉంటుంది. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వందకు వందశాతం.. నెరవేర్చాలన్న లక్ష్యంతో రంగంలోకి దిగిన కెసిఆర్ అనేకానేక విప్లవాత్మక చర్యలు..కార్యక్రమాలతో తెలంగాణ దశదిశను మార్చారు. తెలంగాణ ప్రభుత్వం ముమ్మాటికీ రైతుపక్షపాతిగా వ్యవహరిస్తున్నది. ప్రజల్లో ఎలాంటి అపోహలకు తావులేని విధంగా కుండబద్దలు కొట్టినట్లు తమ వైఖరిని చెప్పడమే కాదు..చేసి చూపుతున్న నేతగా కెసిఆర్ నిలిచారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రకటించారు. రైతుల అభివృద్ధి టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని స్పష్టంగా చెప్పడమే కాదు



అందుకు అనుగుణంగా అనేకానేక కార్యక్రమాలను తీసుకున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చెప్పింది తప్పక చేస్తుందని నమ్మిక కల్పించారు.
రాబోయే రోజుల్లో తెలంగాణను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దు తామని చెప్పారు. ప్రజలకు, పారిశ్రామికవేత్తలు, రైతులకు విద్యుత్ రంగంలో ఎలాంటి బాధలు రానీయమని ఇచ్చిన హామీని నిలబెట్టారు. భూరికార్డులను వందశాతం ప్రక్షాళిస్తామని, నీటిపారుదలకు ప్రథమ ప్రాధాన్యమిస్తామని చెప్పడమే కాదు చేసి చూపారు. ఇండ్ల పథకంలో అక్రమాలు లేకుండా పకడ్బందీ విధానాన్ని అనుసరించి పేదలంతా ఆత్మ గౌరవంగా బతికేలా డబుల్ ఇళ్ల పథకాన్ని దేశంలో తెలంగాణలో మాత్రమే ఇస్తున్న ఘనత కూడా కెసిఆర్‌దే. కేంద ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ కన్నా మన ఆరోగ్యశ్రీ పథకమే అద్భుతమని నిరూపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఆచరించిన, అనుసరించిన, అవలంబించిన అన్ని విధానాలను ప్రజలు ఆమోదించారు. అనంతరం తిరిగి అఖండ మెజార్టీ ఇచ్చి ఈ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించారు. ఇంతటి విశ్వాసాన్ని తమ మీద ఉంచినందుకు అందుకు తగ్గట్లుగా హామీలను నెరవేర్చే బాధ్యతలను చిత్తశుద్ధితో ముందుకు తీసుకుని వెళుతున్నారు. కేంద్రం అండ లేకున్నా అద్భుతప్రగతి సాధిస్తున్నారు. కేంద్రంలో ఇప్పుడు అధికారంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం మనకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వడం లేదని చెప్పడం ద్వారా తొలి సారిగా బిజెపి తీరును ఎండగట్టారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ అనే రెండు పథకాలు దేశానికి ఇప్పుడు ఆదర్శంగా నిలిచాయి. ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి..గోదదావరిని ఎగువ ప్రాంతాలకు తరలించే బృహత్తర కాళేశ్వరం ప్రాజెక్టుతో అసాధా÷-యాన్ని సుసాధ్యం చేసి చూపారు. ఇక కేంద్రం సాయం గురించి ఎప్పుడూ రచ్చే. కేంద్ర పన్నుల వాటాల్లో రావాల్సిన డెవల్యూషన్ ఫండ్స్ వాటా తప్ప అదనంగా ఒక్క రూపాయి రాలేదని పదేపదే చెబుతూనే ఉన్నారు. మొత్తంగా ఎత్తిన జెండా... బిగించిన పిడికిలి అన్నది కెసిఆర్‌కు ఇప్పుడు బాగా కలిసి వచ్చాయి. ఇదే స్పూర్తితో దేశ రాజకీయ ప్రక్షాళనకు కూడా దిగారు. హైదరాబాద్ జలదృశ్యంలో 2001, ఏప్రిల్ 27న ఉదయం 11 గంటలకు నాటి డిప్యూటీ స్పీకర్‌గగా ఉన్న కెసిఆర్ తన పదవికి రాజీనామాచేసి గులాబీ జెండాను ఎగురేశారు. ఈ రెండు దశాబ్దాలలో ఆయన చేసిన పోరాటం నిరుపమానం. ఆమన మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగారు. కెసిఆర్‌కు ఉన్న మంచి వాగ్ధాటి, సమస్యలపై అవగాహన, పోరాట పటిమి అన్నది రేపురేపు జాతీయ రాజకీయాల్లో కూడా పనికి వచ్చే అంశాలు. ఆయనకున్న భాషా పాండిత్యం కూడా జాతీయ రాజకీయాల్లో రాటుదేలాలా చేస్తుందనడంలో సందేహం లేదు. సమకాలీన రాజకీయాల్లో కెసిఆర్‌ను మించిన నేత లేదనడంలో అతిశయోక్తి కాదేమో. తెలంగాణను అద్భుతంగా తీర్చిదిద్దుతున్న క్రమంలో దేశ నాయకత్వం అందితే అంతకు పదింతలు దేశానికి సేవ చేసే సత్తా ఉన్న నేత కెసిఆర్.
గులాబీ పార్టీ ద్విశాబ్ధి ఉత్సవాలను జరుపుకుంటున్న వేళ దేశానికి కెసిఆర్ వేగుచుక్క అయితే అంతకన్నా భాగ్యం ఉండదు.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# చెట్టు పైన తేనేపట్టు

అనగనగా రెండు చెట్లు ఉండేవి.అవి రెండు ఎదురెదురుగా ఉండేవి.వాటిలో ఒకటి మంచి గుణం గల వేప చెట్టు ,మరొకటి స్వార్థ గుణం గల చింత చెట్టు.వేప చెట్టు చాలా బాగా ఉండేది.సత్ప్రవర్తన తో మెదిలేది. అన్ని జీవ రాశులలను బాగా మాట్లాడించేది.అన్ని రకాల పిట్టలను, కోతులను తన పైన కూర్చోనిచ్చేది.చింత చెట్టు ఎవ్వరితో సత్ప్రవర్తనతో మెదిలేది కాదు. మంచిగా మాట్లాడేది కాదు.కోతులను,పిట్టను తన కొమ్మలపై కూర్చోనిచ్చేది కాదు .



ఒక రోజు కొన్ని తేనే టీగలు తేనెపట్టు పెట్టడం కోసం చెట్ల కొమ్మలను చూసుకోవడానికి వెళ్ళాయి. వెళ్తూ వెళ్తూ అవి ఈ రెండు చెట్ల దగ్గరకు వెళ్ళాయి. మొదట ఆ తెనే టీగలరాజు చింత చెట్టు దగ్గరకు వెళ్ళి వారి తేనె పట్టు పెట్టుకోవటానికి అడిగాడు.

"ఏంటి ,నా పైన మీ తేనె పట్టా, మళ్లీ ఒక సారి అడిగావో మీ అంతు చూస్తాను " అని చింత చెట్టు బెదిరించింది.
అప్పుడు తేనె టీగల రాజు మేము అంతా నీచంగా కనిపిస్తున్నామా అని బాధపడి వేప చెట్టు దగ్గరకు వెళ్లి అడిగాడు. వేప చెట్టు తేనె పట్టు తనపై పెట్టుకోవడానికి ఒప్పుకున్నది. తేనెటీగలు మంచి చెట్టుకు కృతజ్ఞతలు చెప్పాయి. కొన్ని రోజుల తర్వాత నలుగురు కట్టెలు కొట్టువారు రెండు చెట్లదగ్గరకు వచ్చారు. వేప చెట్టు పైన ఉన్న తేనె పట్టును చూసి భయపడి " మనం ఈ చెట్టును కొడితే ఆ తేనెటీగలతో మన ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది. ఇంకొక చెట్టును కొట్టుదాము " అని అందులో ఒక పెద్దాయన అన్నాడు.
మిగిలిన ముగ్గురు సరేనని ఎదురుగా నున్న చింత చెట్టు దగ్గరికి వెళ్ళారు. గొడ్డళ్లు తీసి చింత చెట్టును నరకడానికి తయారయ్యారు. తేనేపట్టును వద్దని పెద్ద తప్పు చేసానని చింత చెట్టుకు అర్థమయింది.
చింత చెట్టుకు వచ్చిన ఆపద గమనించిన వేపచెట్టు తేనెటీగల రాజుతో తన మిత్రుడిని రక్షించమని కోరింది. స్వార్థ బుద్ధి గల చింత చెట్టును కాపాడడం ఇష్టం లేకపోయినా, తమకు ఆశ్రయం ఇచ్చిన వేపచెట్టు మాట కాదనలేకపోయాడు రాజు.

చెట్లు కొట్టే వారిపై తేనెటీగలు దాడి చేసాయి. వారు గొడ్డళ్లు తీసుకుని పారిపోయారు.
ఆరోజు మిమ్మల్ని రావద్దని చెప్పాను.ఈరోజు మీరే నన్ను కాపాడరు "అని చింత చెట్టు క్షమాపణ కోరింది. అది వేపచెట్టు మంచితనం వలనేనని తెలుసుకుంది.అప్పటినుండి చింత చెట్టు ప్రతి జీవరాశితో కలిసిమెలిసి జీవించసాగింది.

చింతల అన్వేష్, 7వ,తరగతి
ఉన్నత పాఠశాల, జక్కాపూర్, 502 276
9959007914

# ద్రగ్స్ కేసులో పట్టుబడ్డ భారత సంతతి వ్యక్తికి ఉరి

## పదేళ్లుగా తర్జనభర్జన అనంతరం ఉరేసిన జైలు అధికారులు

## ధృవీకరించిన కుటుంబ సభ్యులు

సింగపూర్ సిటీ,ఏప్రిల్27: పదేళ్లుగా మరణ శిక్ష నుంచి తప్పించాలంటూ చేసుకున్న అభ్యర్థనలు, పిటిషన్‌లు వ్యర్థం అయ్యాయి. డగ్స్ర్ కేసులో పట్టుబడ్డ భారత సంతతి వ్యక్తి నాగేంద్రన్ ధర్మలింగంను ఎట్టకేలకు సింగపూర్‌లో ఉరి తీశారు. బుధవారం ఉదయం ఉరిశిక్షను అమలు చేసినట్లు అధికారులు ధృవీకరించారు. పదేళ్లుగా జైలు జీవితం గడుపుతున్న ధర్మలింగంను.. మానసిక వికలాంగుడనే కారణంతో విడిచిపెట్టాలంటూ విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయింది. నాగేంద్రన్‌న్ ఉరిని అతని కుటుంబ సభ్యులు సైతం ధృవీకరించారు. ఉరికి ముందు నాగేంద్రన్ చివరి కోరికను అధికారులు తీర్చినట్లు తెలుస్తోంది. చివరిసారిగా తన కుటుంబ సభ్యులను ఒకసారి కలుసుకోవాలని ఉందని చెప్పడంతో అధికారులు ఆ ఏర్పాట్లు చేశారు. కుటుంబ సభ్యులతో కొంత సమయం గడిపిన తర్వాత అతడికి మరణశిక్షను అమలు చేశారు. మలేసియాకు చెందిన నాగేంద్రన్ కె ధర్మలింగం అనే భారత సంతతి వ్యక్తి 2009లో సింగపూర్‌లో డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. ఆ సమయంలో అతని వద్ద 42.72 గ్రాముల హెరాయిన్ దొరికినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ అభియోగంపై దోషిగా తేలిన నాగేంద్రన్‌కు 2010లో సింగపూర్ కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ క్రమంలో గతేడాది నవంబరు 10న నాగేంద్రన్‌కు మరణశిక్షను అమలు చేసేందుకు అక్కడి అధికారులు ప్రణాళికలు రూపొందించారు. మానసిక వికలాంగుడైన నాగేంద్రన్‌కు మరణశిక్ష అమలు విషయమై పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. అతనికి క్షమాభిక్ష ప్రసాదించాలంటూ సింగపూర్‌లో నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. యూరోపియన్ యూనియన్ సహా బ్రిటిష్ బిలియనీర్ రిచర్డ్ బ్రాన్సన్ కూడా దీన్ని వ్యతిరేకించారు. ఈ క్రమంలోనే నాగేంద్రన్‌కు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ అతడి తల్లి తరపున న్యాయవాదులు మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు.. నాగేంద్రన్ పిటిషన్‌ను గత బుధవారం కొట్టేసింది. ఇది కోర్టు పక్రియలను దుర్వినియోగం చేయడానికి, నాగేంద్రన్‌కు విధించిన చట్టబద్ధమైన శిక్ష అమలులో అన్యాయంగా ఆలస్యం చేయడానికి తాజా ప్రయత్నం అంటూ సింగపూర్ అటార్నీ జనరల్ చాంబర్స్ అభిప్రాయపడింది. దీంతో న్యాయమూర్తులు ఆండ్రూ ఫాంగ్, జుడిత్ ప్రకాష్, బెలిండా ఆంగ్ చివరి నిమిషంలో అతడి దరఖాస్తును తోసిపుచ్చారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కోర్టు చివరి మాట అంటే చివరి మాటే.. అని అన్నారు. అలాగే బుధవారంఉదయం ఉరిశిక్షను అమలు చేయాల్సిందిగా న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. మలేషియాలోని ఇపో పట్టణంలో నాగేంద్రన్ అంత్యక్రియలు నిర్వహించ నున్నట్లు అతని సోదరుడు నవీన్ కుమార్ మీడియాతో చెప్పాడు.

# హాస్య బ్రహ్మ భమిడిపాటి

## ఏప్రిల్ 28– జయంతి

హాస్య చమత్కార యుక్త మాటలు, సంభాషణలు, రచనల కోసం జీవితాంతం తపించి, తపస్సు చేసి సిద్ధి పొందిన తాపసి భమిడిపాటి కామేశ్వర రావు. వాస్తవానికి ఆయన హాస్య సృష్టి కర్త. అందుకే హాస్య బ్రహ్మగా గుర్తింపు పొందారు. భమిడిపాటి కామేశ్వరరావు (ఏప్రిల్ 28, 1897 – ఆగష్టు 28, 1958) రచయిత, నటుడు, నాటక కర్త.
పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో ఏప్రిల్ 28, 1897 సంవత్సరంలో నరసావధానులు, లచ్చమ్మ దంపతులకు జన్మించారు. వీరు భీమవరంలో పాఠశాల విద్యను పూర్తి చేసి, ప్రతిభావంతులైన విద్యార్థులకిచ్చే ఉపకార వేతనం సహాయంతో, పిఠాపురం మహారాజా కళాశాలలో గణితంలో పట్టా పొందారు. తరువాత కొంత కాలం నరసాపురం, కాకినాడలలో ఉపాధ్యాయునిగా పని చేశారు. 1922లో ఎల్.టి పరీక్షలో ఉత్తీర్ణులై రాజమండ్రి వీరేశలింగం ఆస్తిక ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర అధ్యాపక పదవిలో స్థిరపడి, అదే పాఠశాలకు రెండు సంవత్సరాలు ప్రధానోపాధ్యాయ బాధ్యతలను కూడా నిర్వహించారు. ఉపాధ్యా యునిగా పనిచేస్తూ వీరు చాలా నాటకాలు, నాటికలు, కథలు రచించారు. సమకాలీన సాంఘిక సమస్యలను తమ రచనలలో హాస్యరసాను రంజకంగా మలచిన ప్రజ్ఞాశాలి కావడం హాస్య బ్రహ్మ అని కొనియాడ బడ్డారు. త్యాగరాజు రచనలను, జీవితాన్ని చక్కగా పరిశీలించి రాగ, తాళ, వాద్యాలను ఆ గాయకుని భావానికి అనుగుణంగా సమకూర్చుకుని 'త్యాగ రాజు ఆత్మ విచారం' రచన చేశారు. తన అభిప్రాయాలకు అనుగుణంగా రచించిన తమ నాటకాలను రాజమండ్రి కళాశాల వార్షికోత్స వాలలో ఆయనే దర్శకత్వం వహించి ప్రదర్శించే వారు.



ఆయన స్వయంగా నటులు కూడా. ద్విజేంద్ర లాల్ రచించిన 'చంద్రగుప్త'లో శక్తి సింహ పాత్ర పోషణ ద్వారా ఖ్యాతిని పొందారు.
కామేశ్వర రావు ఎక్కువగా నాటికలు ముఖ్యంగా హాస్య ప్రధానమైన రచనలు గావించారు. ఆయన నాటికలకు చాలాభాగం ఫ్రెంచి నాటక కర్త మోలియర్ వ్రాసిన నాటికలు ఆధారం. ఆయన అనేక విషయాల మీద వ్రాసిన వ్యాసాలు 20వ శతాబ్దపు మొదటి అర్థ భాగము లోని సామాజిక పరిస్థితులను తెలియ చేస్తాయి. ఆయన హాస్యం చదువరికి చురుక్కు మనిపిస్తుంది. ఆయన ఉత్తమమైన హాస్య రచనలతో ఎందరినో మనసారా నవ్వించిన వీరు 1958, ఆగష్టు 28 న పరమపదించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# తెలంగాణ అభివృద్ధి ఆదర్శంగా దేశ రాజకీయాల్లోకి తెరాస

దేశారాజకీయాలలో గణనీయమైన మార్పులు తేవడానికి తెరాస స్థిర చిత్తంతోఉందని, దేశ ప్రజల సంక్షేమం కోరకు ఎలాంటి త్యాగలకైనా సిద్ధమని, ప్రత్యామ్నాయ ఏజండాతో, ప్రపంచంలోనే గొప్ప దేశంగాభారతదేశాని, తీర్చిదిద్దడానికి ప్రపంచ ఆర్థిక, సామాజిక మేధావులతో, మాజీ సీవీల సరవెంట్స్ తో మేధోమథనం చేయడానికి తెరాస ప్రణాళికా రచన చేస్తుందని, రాజకీయ పార్టీల కుంపట్లు, కూటములకు సిద్ధంగా లేదని, ఎవరినో గద్దే దింపడానికి, మారెవరినో గద్దె నేక్కించడానికి తెరాస పావుగా ఉపయోగపడడానికి సిద్దంగా లేదని, తెరాస అధినేత కెసిఆర్ పార్టీ 21 వ ప్లీనరీలో స్పష్టం చేశారు.
దాదాపు 10 గంటలపాటు జరిగిన సుధీర్ఘ ప్లీనరీలో 13 తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. వీటిలో పది తీర్మానాలలో దేశారాజకీయాలను ఎలా మలచాలనే అంశాలనే చేర్చారు. దేశారాజకీయాలలో తెరాస ఎలా ప్రవేశించాలి, కెసిఆర్ పాత్ర ఎలా ఉండాలి, నూతన రాజక పార్టీ ఎలా ఉండాలనే అంశాలపైనే వక్తలు ఎక్కువగా దృష్టి పెట్టారు. ముఖ్యంగా ఈ ప్లీనరీ ముఖ్యలక్ష్యం, కేసీఆర్ను జాతీయ రాజకీయాలలోకి పంపడానికి ఒక ప్రాథమిక వేదికగా మలిచారు. వచ్చే ఆరేడునెలలో వివిధ వర్గాలతో జరిపే సమావేశాలు, చర్చల తరువాత, కెసిఆర్ ఒక నినయం తీసుకోవచ్చని ఈ సమావేశం స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా, బిజెపి మాటరాజకీయాలకు వ్యతిరేకంగా, సర్వమానవ సౌభ్రాతృత్వం, దేశ ఆర్థిక ప్రగతి, ఉపాధి, పరిశ్రమల స్థాపన, జలవనరుల సక్రమ వినియోగం లాంటి అంశాలను ప్రధానంగా చేసుకొని ముందుకు వెళ్లాలని తెరాస ప్రణాళికలు రచిస్తుంది.
ప్రపంచం అంతా స్నేహసౌభ్రాతృత్వాలతో ఆర్థిక ప్రగతి సాధిస్తుంటే, భారతదేశంలో రాజకీయ అధికారం కొరకు మత వైషమ్యాలను పెంచి పోషించడాన్ని తీవ్రంగా గర్హించారు. ఇస్లాం మాట దేశాలుగా ప్రకటీయంచుకొన్న మధ్య ఆసియా దేశాలలో భారత దేశ దేవుళ్ళకు గుళ్ళ కడుతుంటే, మనదేశంలో కూల్చడాలు, కత్తులతో, తుపాకులతో ఊరేగింపులు తీస్తూ, అల్పసంఖ్యాకులను బెదిరించడం ఆటవిక కాలంనాటి మానసికతకు నిదర్శమని ఘాటుగా విమర్శించారు. ఒక్క మధ్య ఆసియాలోనే కాకుండా క్రైస్తవమతస్తులు అధిక సంఖ్యాకులు ఉండే అమెరికా, యూరోప్ దేశాలలో కూడా మన దేవాలయాలను ననిర్భయంగా నిర్మించుకొని, నిర్వహిస్తున్న ఈ రోజుల్లో వందల ఏళ్ల క్రితం వచ్చిన ఇస్లాం మతస్తులు భారతేయులే కదన్నట్లు, వారిని దేశం నిండి వెల్లగొట్టాలనే రీతిలో ప్రసంగాలు, దాడులు చేస్తుంటే, అధికారంలో ఉన్న వారు మౌనంగా ఉండడం దేశ ప్రగతికి గొడ్డలిపెట్టని తీర్మాణాలలో పేర్కొన్నారు. పరమతసహనానికి ప్రతీక అయిన భారతీయ సంస్కృతిలో



అల్పసంఖ్యాకులైన వారిని బెదిరించి, రాజకీయ పబ్బంగడుపుకొనేవారు, దేశ ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ అధ్వాన్నంగా దిగజారుతున్నా పట్టించుకొకపోవడం వారి మానసిక దౌర్భాలయానికి నిదర్శనమని, మనదేశంలో లాగే ఇస్లాం దేశంలో ఉన్న దాదాపు 13 కోట్ల మంది భారతీయులపట్ల, ఆదేశస్తులు వ్యవహరిస్తే, మనదేశ ప్రజల పరిస్థితి ఏమిటని వక్తలు ప్రసహించారు. అమెరికా, యూరోప్ దేశాలలో ఉన్న భారతీయులయన్నా, అరబ్ దేశాలలో ఉన్న భారతీయ కార్మికులు పంపే విదేశీ మరకమే ఎక్కువ. ఇక్కడ ఉన్న వారికే ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం, అక్కడి నుండి కూడా వలసలు మొదలైతే,ఆ ప్రజల ఆర్థియక పరిస్థితి ఏమిటని ప్రసహించారు.
ఉత్తర భారతం,దక్షిణ భారతం అని కాకుండా, బిజెపి పాలిత, ప్రతిపక్షపాలిత రాష్ట్రాలు అని కాకుండా, భారతదేశం అంతా ఒకటే అనే సహృదయంతో, దేశ వనరులు, మానవ శక్తి అంతా దేశ ప్రయోజనాలకొరకే అని భావించి, అందరి ఆర్థిక, సామాజిక అభివృద్ధి కొరకు తెలనగా అభివృద్ధి ప్రణాళికలను, పథకాలను ఆదర్శంగా తీసుకొని, దేశప్రజాల మన్నలను పొందలనేదే తెరాస లక్ష్యం అని ప్లీనరీలో కెసిఆర్ వెల్లడించారు. పదేళ్ళ కాలం పాలించాలని బిజెపికి ప్రజలు పట్టం కడితే, 8 సంవత్సరాలు పూర్తయినా, దేశ ప్రగతీ తిరోగమనంలో నడపడమే తప్ప ఏమాత్రం కముందుకు తీసుకెళ్ళే ఆలవచ్చానాలు లేని మధ్య యుగపు ఆలోచనల ప్రభుత్వాన్ని గద్దె దించి, నిజంగా అందరి అభ్యున్నతిని కోర్ నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని నెలకొల్పడమే తెరాస ఆశయమని, ఆదిశగా, తెలంగాణ రాష్ట్ర సాధనాకోరకు చేసిన పోరాట స్పూర్తితో ముందుకు వెళ్లాలని ప్లీనరీ తీర్మానించింది.

– సిహెచ్. వి ప్రభాకర్ రావు.

# ప్రజానుకూల ఫ్రంట్

మొదటిపేజీ తరువాయి..

పాటు పలువురు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ ప్లీనరీ వేదికగా సీఎం కేసీఆర్ ప్రసంగించారు. 2000లో తాను తెలంగాణ అని మాట్లాడితే.. ఏం పని లేదా అని కొందరు అన్నారు. సంకల్పంతో జన్మనిచ్చిన తల్లి దండ్రులకు, ఆ భగవంతుడికి దండం పెట్టి బయలుదేరి తెలంగాణ సాధించాం. అంతేకాదు.. సాధించిన తెలంగాణను దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచేలా చేశామన్నారు. చేయగలిగే సామర్థ్యం, సంకల్పం, చిత్తశుద్ధి ఉంటే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థికశక్తిగా ఎదిగే వనరులను భారత్ కలిగి ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. కానీ ఇవాళ



దుఖ పడుతున్నాం. నివారణ జరగాలి. కేసీఆర్ రాజకీయ ఫ్రంట్ ప్రకటిస్తాడా? అని అంటున్నారు. దేశం బాగు కోసం ఒక ప్రాసెస్ జరగాలి. భారతదేశ ప్రజలకు అనుకూలమైన ఫ్రంట్ ఉంటది. ఈ దేశాన్ని గొప్పగా తీర్చిదిద్దే ప్రత్యామ్నాయ ఎజెండాకు శ్రీకారం చుడుదాం. దేశం బాగుపడటానికి మన రాష్ట్రం నుంచి ప్రారంభం జరిగితే అది మనందరికీ గర్వకారణం అని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన.. దేశ రాజకీయాలను ప్రభావితం చేయడానికి, గతిని, స్థితిని మార్చడానికి, దేశాన్ని సరైన ప్రగతి పంథాలో నడిపించడానికి హైదరాబాద్ వేదికగా కొత్త ఎజెండా, ప్రతిపాదన, సిద్ధాంతం తయారై దేశం నలుమూలల వ్యాపిస్తే ఈ దేశానికే గర్వకారణంగా ఉంటుందని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ గుంపు కాదు.. కూటమి కాదు.. ప్రత్యామ్నాయ ఎజెండా ఈ దేశానికి కావాలి. ఆ దారులు వెతకాలని సూచించారు. నూతన వ్యవసాయ విధానం, నూతన ఆర్థిక విధానం, నూతన పారిశ్రామిక విధానం రావాలి. అందుకు అవసరమైన వేదికలు తయారు కావాలి. ఆ భారతదేశం లక్ష్యంగా పురోగమించాలి. సంకుచిత రాజకీయాలు వద్దు. దేశానికి కావాల్సింది అభ్యుదయ పథం కావాలి. అప్పుడే దేశం అద్భుతంగా బాగుపడతది. ఉజ్వలమైన భారత్ తయారవుతోంది అని కేసీఆర్ పేర్కొన్నారు. దేశానికి కావాల్సింది బీజేపీని గద్దె దించడమో, రాజకీయ ఎజెండానో కాదని.. ప్రత్యామ్నాయ ఎజెండా అవసరమని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అన్నారు. టీఆర్ఎస్ 21వ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా హైదరాబాద్ హెచ్ఐసీసీలో జరిగిన ప్లీనరీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో జాడ్యాలు, అవాంఛితమైన, అనారోగ్యకరమైన, అవసరమైన పెదధోరణులు ప్రబలుతున్నాయన్నారు. భారత దేశం శాంతికి అలవమైన సమాజం. కానీ, అవసరమైన జాఢ్యాలు పెరిగిపోతున్నాయి. ఇది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదు. ఇంత అద్భుతమైన దేశంలో సంకుచిత, ఇరుకైన విధానాలు.. దేశ గరిమకు గొడ్డలి పెట్టుగా పరిణమిస్తున్నాయి. మంచి మార్గాలు కనిపించడం లేదు. అందుకే ఒక రాష్ట్రంగా ఏం చేయాలో, మన ప్రవర్తన ఎలా ఉండాలి.. ఎలాంటి పాత్ర పోషించాల్సిన అవసరం ఉంది. అలాగే దేశ అభ్యున్నత కోసం యథాశక్తిగా కృషి చేయాల్సి ఉంటుందని సీఎం కేసీఆర్ పిలుపు ఇచ్చారు. తెలిసిన దాని చుట్టే ఆలోచనలు తిరుగుతున్నాయి. చదువుకున్న వాళ్లకు సైతం చాలా విషయాలు దూరంలోనే ఉన్నాయి. 75 ఏళ్ల స్వాతంత్య్రంలో ఏం జరిగందో దేశ ప్రజలందరికీ తెలుసు. ఏ పద్ధతిలో స్వాతంత్య్ర ఫలాలు ప్రజలకు లభించాలో ఆ పద్ధతిలో లభించలేదు. తెలంగాణ పని చేసిన పద్ధతిలో దేశం పని చేసి ఉంటే.. ఫలితం మరోలా ఉండేది. ఈ మాట కాగ్, ఆర్థిక నిపుణులు చెప్తున్న మాట. దేశంలో కరెంట్‌కోతలు కొనసాగుతుంటే.. తెలంగాణ మాత్రం వెలుగు జిలుగులని గర్వంగా చెప్తున్నా. తాగునీరు, కరెంట్ అందలేని పరిస్థితులు. వాళ్ల ఉపన్యాసాలు వింటే మైకులు పగిలిపోతాయి. వాగ్దానాలు ఎక్కువ.. పని తక్కువ. ఇంత దుస్థితి ఎందుకు? ఎవరి అసమర్థత? వనరులు లేవంటే వేరు.. కానీ, ఉండి కూడా అందించలేని పరిస్థితి దాపురించిందన్నారు. పరిష్కారాలు కనబర్చాల్సింది విపరీతంగా ఉన్న సమస్యల మీద. ప్రపంచంలోనే యువ జనాభా ఉన్న దేశం భారత్.. కానీ, దరిద్రమే తాండవిస్తోంది. ప్రతిభాపాటవాలను విదేశాల్లోనే ఖర్చు పెడుతున్నారు. అద్భుతంగా పురోగమించాల్సిన దేశం.. వెనుకబడి పోతోంది. మట్టిని కూడా సింగపూర్ పొరుగుదేశం నుంచి తెచ్చుకుంటుంది. నీళ్లు కూడా మలేషియాదే. కానీ, వాళ్ల ఆర్థిక పరిస్థితి ఎందుకు మెరుగ్గా ఉంది. ఇది కఠోరమైన వాస్తవం. నిప్పులాంటి నిజం. హేతుబద్ధమైన వాదం. స్వచ్ఛమైన కఠోరమైన వాస్తవం. కాదనుకుంటే నీతి ఆయోగే ఖండించేది కదా అన్నారు. అన్నీ మనకే తెలుసన్న అహంకారం పక్కనపెట్టాలి.. తెలిసిన వాళ్లను తెలియని వివరాలు అడిగి నేర్చుకోవాలి. అలా చేయబట్టే తెలంగాణ ప్రతీ రంగంలో అవార్డులు సాధిస్తోందని సీఎం కేసీఆర్ అన్నారు. కొన్ని పార్టీల మిత్రులు మనమంతా ఏకం కావాలని, బీజేపీని గద్దె దించాలని కోరారు. చెత్త ఎజెండా తాను వెంట రాలేనని చెప్పానని సీఎం కేసీఆర్ అన్నారు. గద్దె ఎక్కించాల్సింది ప్రజలని, తెలియజేయాల్సింది ప్రజలకు, మారాల్సింది దేశ ప్రజల జీవితాలు, కావాల్సింది మౌలిక వసతులని సీఎం కేసీఆర్ ప్రసంగించారు. అందరికీ రేషన్ బియ్యం ఇచ్చినందుకే ఓటేయాలని ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలను కోరాడు. ఇదా పరిస్థితి అన్నారు. దేశం తన లక్ష్యం కోల్పోయింది. లక్ష్యరహిత దేశంగా భారత్ ముందుకెళ్తోంది. సామూహిక లక్ష్యాన్ని కోల్పోయి ఏకతాటిగా భారత్ ఎందుకు ముందుకు వెళ్లలేకపోతోందన్నారు. ఈ క్రమంలో మనపయనం ఎలా ఉందో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని సీఎం కేసీఆర్ అన్నారు.

దేశంలో అనారోగ్యమైన వాతావరణం నెలకొంది. రావాల్సింది రాజకీయ ఫ్రంట్‌లు కాదని, రాజకీయ పునరేకీరణ కాదని, ప్రత్యామ్నాయ ఎజెండా కావాలని సీఎం కేసీఆర్ ఉద్ఘాటించారు. నూతన వ్యవసాయం, పారిశ్రామిక, ఆర్థిక విధానాలు కావాలి. ప్రతీ ఒక్కరికీ పని చేసే అవకాశం రావాలి. అద్భుతమైన దేశ నిర్మాణం జరగాలి. అంతేకానీ, సంకుచిత రాజకీయం కాదన్నారు.పాలమూరు జిల్లాలో వలసలు ఆగిపోయాయని అన్నారు. ఇవాళ తెలంగాణకు 11 రాష్ట్రాల నుంచి మన వద్దకు వలసలు వస్తున్నారు. బీహార్ హమాలీ కార్మికులు లేకపోతే తెలంగాణ రైస్‌మిల్లులు నడవడం లేదు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ లో భవన నిర్మాణ రంగంలో ఉత్తరప్రదేశ్, బీహార్ కార్మికులు పని చేస్తున్నారు. తెలంగాణలో పని పుష్కలంగా దొరుకుతోంది. శాంతి భద్రతలు పటిష్టంగా ఉన్నాయని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతికి తావులేకుండా పాలన సాగిస్తున్నామని సిఎం కెసిఆర్ అన్నారు. అవినీతి మంత్రులు లేరని సీఎం కేసీఆర్ అన్నారు. అవినీతి రహితంగా, చిత్తశుద్ధితో ప్రణాళికబద్ధంగా ముందుకెళ్తున్నామని తెలిపారు. పాలమూరు- రంగారెడ్డిని పూర్తి చేసుకుంటే రాష్ట్రం మరింత సస్యశ్యామలంగా మారుతుందన్నారు. ఎందరో మహానుభావులు, శ్రేణుల కష్టమే టీఆర్ఎస్‌కు ఈ విజయం సాధించి పెట్టిందని తెలిపారు. కర్నాటకలో అవినీతికి పాల్పడిన ఒకరు మంత్రి పదవి కోల్పోయారని, ఆ పరిస్థితి తెలంగాణలో రాదన్నారు. ధరణి ద్వారా రైతులు, భూ యాజమాన్య సమస్య తీరిందని తెలిపారు.

గొప్పలు చెప్పుకొని పొంగిపోవడం లేదు.. వాస్తవాలు మాట్లాడుకుంటున్నామన్నారు. పలు పెద్ద రాష్ట్రాలను అధిగమించి మన తలసరి ఆదాయం రూ.2,78,000ని రెట్టింపు కంటే ఎక్కువగా చేసుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకప్పుడు 3 మెడికల్ కాలేజీలుంటే ఇప్పుడు 33కు పెంచామని తెలిపారు. పోలీస్ కానిస్టేబుల్, గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఇచ్చామన్నారు. తెలంగాణను జీరో ఫ్లోరైడ్ రాష్ట్రంగా నిలిపామని కేసీఆర్ పేర్కొన్నారు. టీఆర్ఎస్ తెలంగాణ ప్రజల ఆస్తి అని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణకు టీఆర్ఎస్ ఒక రక్షణ కవచం అన్నారు. రాష్ట్రానికి టీఆర్ఎస్ పెట్టని కోట అని..దాన్ని ఎవరూ బద్దలు కొట్టలేరని కేసీఆర్ పేర్కొన్నారు. ఎన్నో అవమానాలు, ఛీత్కారాలు, ఓటములు...గెలుపుల తర్వాత రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఇప్పుడు దేశానికే రోల్ మోడల్‌గా పాలన సాగిస్తున్నామని కేసీఆర్ తెలిపారు. 60 లక్షల మంది పార్టీ కార్యకర్తలతో..వెయ్యి కోట్లకు పైగా ఆస్తులు ఉన్న పార్టీ ఒక్క టీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు. తెలంగాణ ప్రజల కాపలాదారు టీఆర్ఎస్ పార్టీ అని, దేశంలో 10 ఉత్తమైన గ్రామాల్లో అన్ని తెలంగాణ ప్లలెలే ఉన్నాయన్నారు. దేశంలో 20 ఉత్తమ గ్రామాల్లో కూడా 19 తెలంగాణవే ఉన్నాయని తెలిపారు. అవార్డులు, రివార్డులు రాని శాఖలు తెలంగాణలో లేనేలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, విద్యుత్ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామని తెలిపారు. ఏ రంగం తీసుకున్నా అద్భుతమైన ఫలితాలను తెలంగాణ రాష్ట్రం సాధించిందని కేసీఆర్ తెలిపారు. భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో కరెంట్ కోతలతో ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్వాకం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ పొరుగున ఉన్న రాష్ట్రాల్లో కూడా కరెంట్ కోతలున్నాయి. చుట్టూ అంధకారమే ఉన్నప్పటికీ.. మణిద్వీపంలా తెలంగాణ వెలుగుతున్నదని కేసీఆర్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో దేశంలో విపరీతమైన జాఢ్యాలు, అనారోగ్యకరమైన, అవసరం లేవనుటవుంటి పెడ ధోరణులు ప్రబలుతున్నాయని కేసీఆర్ తెలిపారు. భారత సమాజానికి ఇది శ్రేయస్కరం కాదు. సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదరించాలి. అద్భుతమైన ఈ దేశంలో దుర్మార్గమైన విధానాలు దేశ ఉనికినే ప్రశ్నించే స్థాయికి పోతున్నాయి. ఈ సందర్భంలో ఒక రాజకీయ పార్టీగా మనం ఏం చేయాలి. మన ఆలోచన ధోరణి విధంగా ఉండాలన్నారు కేసీఆర్. ఈ దేశ అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వాళ దేశంలో స్థాపిత విద్యుత్ శక్తి సామర్థ్యం.. 4,01,035 మెగావాట్ల అందుబాటులో ఉందని సీఎం తెలిపారు. అందుబాటులో ఉన్న వినియోగించలేని పరిస్థితిలో ఈ దేశం ఉంది. 4 లక్షల మెగావాట్ల విద్యుత్ శక్తి ఉన్నప్పటికీ.. 2 లక్షలకు మించి వాడటం లేదు. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా కరెంట్ కోతలు ఉన్నాయి. పంటలు ఎండిపోతున్నాయి. మన చుట్టూ ఉన్న రాష్ట్రాల్లో కూడా కరెంట్ కోతలు ఉన్నాయి. చుట్టూ అంధకారం ఉంటే ఒక మణిద్వీపంలా తెలంగాణ వెలుగుతున్నది. ఏడేండ్ల క్రితం మనకు కూడా కరెంట్ కోతలే. కానీ మనం ఆ సమస్యను అధిగమించాం. వెలుగు జిలుగుల తెలంగాణగా తీర్చిదిద్దుకున్నాం. తెలంగాణలా దేశం పని చేసి ఉంటే.. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ముంబై నుంచి కోల్‌కతా వరకు 24 గంటలకరెంట్ ఉండేది. దేశంలో ఉన్న సీఎంల సమక్షంలో, ప్రధాని అధ్యక్షతన వహించే నీతి ఆయోగ్‌లోనూ ఈ విషయాన్ని కుండబద్దలు కొట్టి చెప్పాను. కానీ లాభం లేదని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ దేశంలో 65 వేల టీఎంసీల నీరు పుష్కలంగా ఉండగా.. రాష్ట్రాల మధ్య నీటి యుద్ధాలు ఎందుకు ఉత్పన్నమవుతున్నాయని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. ఈ దేశంలో సజీవంగా ప్రవహించే నదుల్లో ఉన్న నీటి లభ్యత 65 వేల టీఎంసీలు అని కేసీఆర్ తెలిపారు. మరో నాలుగైదు టీఎంసీల లెక్క తేలాల్సి ఉంది. ఇది అంతర్జాతీయ గొడవల్లో ఉంది.

ఇప్పటి వరకు కట్టిన ప్రాజెక్టుల ద్వారా 29 వేల టీఎంసీలు మాత్రమే దేశం వాడుకుంటోంది. దేశంలో ఎక్కడా చూసిన నీటి యుద్ధాలే. దీనికి కారణం ఎవరు. 65 వేల టీఎంసీల నీరు ఉండి కావేరి జలాల కోసం తమిళనాడు, కర్ణాటక మధ్య యుద్ధం, సింధూ ? స్లటెజ్ జలాల కోసం రాజస్థాన్-హర్యానా మధ్య యుద్ధం ఏర్పడిందన్నారు. నీసం తాగునీళ్లకు కూడా ఈ దేశం నోచుకోవడం లేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి సమస్యలున్నాయి. కరెంట్ కోతలున్నాయి. మాటలు చెప్తే మైకులు హోరెత్తుతున్నాయి. వాగ్దానాల హోరు.. పనిలో జీరో. మౌలిక వసతులు లేవు అని కేంద్రాన్ని విమర్శించారు. తాగడానికి నీళ్లు లేని దుస్థితిలో ఈ దేశం ఉంది.

ఇది ఎవరి అసమర్థత. ఈ సమస్యలు పరిష్కరించబడాలి. ఇందుకోసం జరిగే ప్రస్థానంలో, ప్రయత్నంలో ఉజ్వలమైన పాత్ర మన రాష్ట్రం పోషించాలని కేసీఆర్ పేర్కొన్నారు. ఒక్కటే ఒక్క మాటలో చెప్పాలంటే ఈ దేశంలో అత్యధిక యువశక్తి ఉందని కేసీఆర్ తెలిపారు. 13 కోట్ల మంది భారతీయులు విదేశాల్లో జీవనం కొనసాగిస్తున్నారు. భారత పౌరులు అమెరికాలో గ్రీన్ కార్డు దొరికితే.. ఇక్కడ వారి తల్లిదండ్రులు పార్టీలు చేసుకుంటున్నారు. ఏమిటి ఈ దౌర్భాగ్యం. అన్ని వనరులు ఉండి ఈ దేశం ఎందుకు కూనారిల్లుతుంది.

దీని మీద అందరం ఆలోచించాలి. ప్రజా జీవితంలో పని చేస్తున్నాం కాబట్టి.. ఈ దేశానికి పట్టిన దుస్థితిని తరిమేయాలి. మట్టి, నీళ్లు లేని సింగపూర్ ఆర్థిక పరిస్థితిలో నంబర్ వన్‌లో ఉందన్నారు. మంచినీళ్లు కూడా మలేషియా నుంచి కొంటారు. అన్నం ముద్ద కూడా వారిది కాదు. ఆ దేశంలో ఏమి లేదు.. కానీ ఆర్థిక స్థితిలో నంబర్ వన్‌గా ఉంది. మన దగ్గర అన్ని ఉన్నాయి కానీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడటం లేదు. ఇది కఠోరమైన వాస్తవం.. నిప్పులాంటి నిజం అని కేసీఆర్ తేల్చిచెప్పారు.

## దుర్మార్గంగా మారిన గవర్నర్ వ్యవస్థ

- అన్ని రాష్ట్రాల్లోనూ గవర్నర్‌తో పంచాయితీలే
- ఆనాడు ఎన్టీఆర్‌ను సైతం గద్దె దించారు
- ప్లీనరీ వేదికగా సీఎం కేసీఆర్ విమర్శలు
- గ్యాదరి భారత రాష్ట్ర సమితి ఆకాంక్షకు ప్రశంసలు
- దేశంలో కులమతాల పేరిట రాజకీయాలు
- హిజాబు, హలాలు రాజకీయాలు
- జాతిపితనే అవమానించేలా ప్రసంగాలు
- సర్జికల్ స్ట్రయిక్స్, కాశ్మీర్ ఫైల్స్ పేర విద్వేషాలు
- ప్లీనరీ వేదికగా మతరాజకీయాలపై మండిపడ్డ కేసీఆర్



హైదరాబాద్,ఏప్రిల్27: గవర్నర్ వ్యవస్థపై సీఎం కేసీఆర్ మండిపడ్డారు. టీఆర్ఎస్ ప్లీనరీలో ఆయన మాట్లాడుతూ.. గవర్నర్ వ్యవస్థ దుర్మార్గంగా మారిందన్నారు. గవర్నర్ వ్యవస్థ వక్రమార్గంలో నడుస్తోందన్నారు. మహారాష్ట్రలో 12 మంది ఎమ్మెల్సీల కోసం తీర్మానం చేసి పంపితే గవర్నర్ తన వద్దే పెట్టుకున్నారన్నారు. తమిళనాడు, బెంగాల్‌లో సైతం పంచాయితీ నడుస్తోందన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌పై కేసీఆర్ ప్రశంసలు కురిపించారు. ప్రజల బలంతో గెలిచిన ఎన్టీఆర్ దుర్మార్గపు గవర్నర్ వ్యవస్థను గద్దె దించారన్నారు. అదే ఎన్టీఆర్‌ను ప్రజలు తిరిగి గద్దెను ఎక్కించారన్నారు. దేశంలో కొత్త రాజకీయ శక్తి ఆవిర్భవించాలన్నారు. అందులో టీఆర్ఎస్ కీలక భూమిక పోషిస్తుందన్నారు. దేశంలో జరుగుతున్న పరిణామాలపై చర్చ జరగాలని.. జాతిపితను చంపిన హంతకులను పూజించడం దుర్మార్గమన్నారు. మత పిచ్చితో దేశాన్ని ఎటువైపు తీసుకు వెళుతున్నారని కేసీఆర్ ప్రశ్నించారు. ఇటీవల ఎమ్మెల్యే గ్యాదరి కిషోర్ ఓ వ్యాసం రాశాడని.. అది తనను ఎంతో ఆకట్టుకుందని సీఎం కేసీఆర్ తన ప్రసంగంలో చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చాలని టీఆర్ఎస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్ వ్యాసం రాసినట్లు ఆయన వివరించారు. తెలంగాణ సాధన కోసం పెట్టిన పార్టీ లక్ష్యాన్ని సాధించిందని.. ఇప్పుడు భారత దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపే రాజకీయ పార్టీ కావాలి కాబట్టి ఆయన టీఆర్ఎస్ పార్టీ పేరును భారతీయ రాష్ట్ర సమితిగా మార్చాలని కోరుతున్నట్లు కేసీఆర్ పేర్కొన్నారు. అయితే ఈ దేశంలో కొత్త రాజకీయ శక్తి ఆవిర్భావించాలని, సందర్భానుసారం స్పందించే గుణం ఉండాలని కేసీఆర్ ఆకాంక్షించారు. దేశంలో తుఫాన్‌ను సృష్టించి దుర్మార్గాలను తరిమేసే రోజులు దగ్గర్లోనే ఉంటాయన్నారు. అందులో టీఆర్ఎస్ కూడా ఉజ్వలమైన పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. దేశంలో మతం, కులం పేరిట రాజకీయాలు చేస్తున్న పార్టీలపై ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఈ దేశానికి కావాల్సింది కత్తుల కోలాటలు, తుపాకుల చప్పుళ్లు కాదు.. కరెంట్, సాగునీరు, తాగునీరు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అని కేసీఆర్ స్పష్టం చేశారు. జాతిపిత గాంధీని దూషణలు చేస్తున్నారు. ఏ దేశం కూడా ఇలాంటి దూషణలు చేయదు. ఇదేం దుర్మార్గం.. స్వాతంత్య్రం కోసం వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి, జాతిపితగా పేరు తెచ్చుకున్న వ్యక్తిని దుర్భషలాడటమా? ఆయనను చంపిన హంతకులను పూజిచం దమా? ఇది సంస్కృతా? ఇది పద్ధతా? ఎందుకు ఈ విద్వేషం. ఏం ఆశించి దీన్ని రగుల్చుతున్నారు. ఏ రకమైన మత పిచ్చి లేపుతున్నారు. మత విద్వేషాలు మంచిది కాదు. కుటిల రాజకీయాలు చేసి, పదవుల కోసం విధ్వంసం చేయడం తేలికనే. అదే కట్టాలంటే ఎంత శ్రమ అవసరం అని కేసీఆర్ ప్రశ్నించారు.

దేశంలో మత చిచ్చు రేపుతున్నారని బీజేపీ నేతలను ఉద్దేశించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జాతిపితగా పేరు తెచ్చుకున్న వ్యక్తిని దుర్భాషలాడు తున్నారని.. ఇదా మన సంస్కృతి.. ఇదేనా భారతదేశం అని ప్రశ్నించారు. ఏం ఆశించి బీజేపీ నేతలు విద్వేషాలు రెచ్చగొడుతున్నారని.. దేశాన్ని ఎటు తీసుకువెళ్తు న్నారని నిలదీశారు.సమస్యలతో దేశం సతమతమవుతుంటే.. దీనిపై దృష్టి పెట్టకుండా.. విద్వేషం, ద్వేషం ఒక పిచ్చి దేశానికి లేపి రాజకీయ పబ్బం గడుపుతున్నారని కేసీఆర్ మండిపడ్డారు. పుల్వామా, సర్జికల్ స్ట్రైక్స్ కశ్మీర్ ఫైల్స్ అంటూ విద్వేషాలను రెచ్చగొడుతున్నారు. ఇదేమీ దౌర్భాగ్యం. ప్రేమతో, అనురాగంతో. సోదరభావంతో ఉజ్వలమైన భారత్‌ను నిర్మించాలి. పిచ్చి కొట్లాటలతో నష్టపోతున్నామని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో దేవుని పేరుమీద జరిగే ఊరేగింపులో కత్తులు, తుపాకులతో చెలరేగిపోయారు. ఈ భారతదేశమేనా మనకు కావాల్సింది. మహాత్ముడు కలలగన్నది ఈ దేశమేనా? ఇదేనా ప్రజలు కోరుకునేది. కత్తుల కోలాటలు ఎవరికి కావాలి. కావాల్సింది కరెంట్, సాగునీరు, మంచినీళ్లు, ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు. వాటన్నింటిని పక్కకు పెట్టేసి, మతం, కులం పేరుతో విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. ఈ దేశం ఇట్లనే నాశనం కావాల్నా. లేదు టీఆర్ఎస్ గా మనం కూడా ఒక పాత్ర పోషించాల్నా? మన శక్తిని ప్రదర్శించి ఈ దుర్మార్గాన్ని నిలువరించి ఒక మార్గాన్ని చూపెట్టాల్నా.. ఇలాంటి ప్రశ్నలు మన ముందున్నా యని కేసీఆర్ తెలిపారు. మన పొరుగు రాష్ట్రం కర్ణాటక రాజధాని బెంగళూరు సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరు సంపాదించిందని కేసీఆర్ గుర్తు చేశారు. అక్కడ 30 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలున్నాయి. పరోక్షంగా మరో 30 లక్షల మంది బతుకుతున్నారు. దీని వెనుకాల ఎంతో కృషి ఉంది. కానీ ఇటీవల కాలంలో హిజాబ్, హలాల్ జరుగుతుందీ ఆ రాష్ట్రంలో. కులం,మతం పేరుతో దుర్మార్గపు రాజకీయాలు చేస్తున్నారు. అమెరికాలో మనోళ్లు 13 కోట్ల మంది ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారు మీరు మా మతస్తులు, కులస్తులు కాదు అని పంపిస్తే ఈ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇస్తదా? మత విద్వేషాలను రెచ్చగొట్టే ఈ దేశం ఉద్యోగాలను ఇస్తదా? ఇది ఎవరికీ మంచిది కాదు. దీని వల్ల ఏం సాధిస్తారు. దేశం అన్ని రంగాల్లో నాశనమై పోయింది. పోయినా సర్కారే మంచిగా ఉండే అని మాట్లాడుతున్నారు. నిరుద్యోగం పెరిగింది. ఆకలి పెరిగింది. రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. నిత్యావసరల ధరలు పెరుగుతున్నాయి. పరిశ్రమలు మూతపడ్డాయని దీనిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు.

## టిఆర్ఎస్ ఆవిర్భావంతో తెలంగాణకు దిక్సూచి

మొదటిపేజీ తరువాయి..

శుభాకాంక్షలు తెలిపారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ పెట్టే నాటికి రాష్ట్ర సాధన కోసం చేసిన అనేక ప్రయత్నాలు విఫలమయ్యాయి. నిస్పృహాలో ఉన్న తెలంగాణ సమాజాన్ని జాగృతం చేసి రాజకీయ పక్రియ ద్వారా రాష్ట్రాన్ని సాధిస్తానని కేసీఆర్ ముందు అడుగు వేశారని కవిత గుర్తు చేశారు. చిన్న రాష్ట్రాల ఆవిర్భావం అనే అంశం, దేశ రాజకీయాలు, జాతీయ పార్టీల మీద ఆధారపడి ఉన్న సమయంలో, తన రాజకీయ చతురతను ప్రదర్శించి, దేశంలోని వివిధ పార్టీల మద్దతును కేసీఆర్ కూడగట్టారని పేర్కొన్నారు. మొదటిసారిగా తెలంగాణ అంశాన్ని జాతీయ రాజకీయ ఎజెండాలో చేర్చి , రాష్ట్రపతి ప్రసంగంలో చెప్పించి, వివిధ పార్టీలతో జై తెలంగాణ అనిపించడానికి ప్రజా పోరాటాలను నిర్మించారని తెలిపారు. అంతిమంగా రాజకీయ పక్రియ ద్వారా రాజ్యాంగ బద్ధంగా, శాంతియుతంగా, దేశ భౌగోళిక చిత్రపటాన్ని మారుస్తూ 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో టిఆర్ఎస్ పాత్ర అద్వితీయం అని కవిత ప్రశంసించారు. రాష్ట్ర సాధనలో ప్రధాన కర్త, కర్మ, క్రియ అన్నీ కూడా మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. వారితో నడిచిన టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచిన తెలంగాణ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. ఈరోజు మన గులాబీ జెండా, టీఆర్ఎస్ పార్టీ రెండు దశాబ్దాలు పూర్తి చేసుకొని 21వ వసంతంలోకి అడుగుపెడుతున్న క్షణాన ఆనందంగా ఉందన్నారు.

## తెలంగాణాలో మున్సిపల్ కార్యక్రమాలు భేష్

### ప్రశంసించిన తమిళనాడు అధికారుల బృందం

హైదరాబాద్,ఏప్రిల్27: వ్యర్థ పదార్థాల నిర్వహణ, మున్సిపల్ పరిపాలన లో తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్న పలు కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని తమిళనాడుకు చెందిన మున్సిపల్ పరిపాలన శాఖ ఉన్నత స్థాయి అధికారులబృందం ప్రశంసించింది. నేడు సాయంత్రం బీఆర్ కేఆర్ భవన్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ను తమిళనాడు అధికారుల బృందం కలిసింది. తమిళనాడు రాష్ట్రమున్సిపల్ పరిపాలన, మంచినీటి సరఫరా శాఖ అడిషనల్ చీఫ్ సెక్రెటరీ శివ దాస్ మీనా, గ్రేటర్ చెన్నై మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, ముఖ్య కార్యదర్శి గగన్ దీప్ సింగ్ బేడీ, జాయింట్ సెక్రెటరీ జాన్ లూయిస్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ పొన్నయ్య, చెన్నై కార్పొరేషన్ సీనియర్ అధికారులు సి.ఎస్. సోమేశ్ కుమార్ ను కలసిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా తమిళనాడు అడిషనల్ సి.ఎస్.శివ దాస్ మీనా మాట్లాడుతూ, వ్యర్థపదార్థాల నిర్వహణ, మున్సిపల్ పరిపాలనా రంగంలో తెలంగాణా ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను ప్రశంసించారు. ప్రధానంగా జవహర్ నగర్ లో శాస్త్రీయ పద్ధతిలో డంప్ యార్డ్ నిర్వహణ, వ్యర్థాలనుండి విద్యుత్ తయారీ, భవన నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్లు, స్వచ్ఛ్ ఆటో ల వినియోగం, స్వచ్ఛ్ కార్యక్రమాలను పరిశీలించామని వెల్లడించారు. తెలంగాణా లో అమలవుతున్న కార్యక్రమాలను తమిళనాడులో అమలు చేసేందుకు ప్రయత్నిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ తో మున్సిపల్ రంగంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలు ప్రవేశ పెట్టి అమలు చేస్తున్నామని వివరించారు. వీటిలో ప్రధానంగా ఇంటింటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరణకై స్వచ్ఛ ఆటోలను ప్రవేశ పెట్టడం, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో శాస్త్రీయ పద్ధతుల అమలు, వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటు, నిర్మాణ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ల ఏర్పాటు, ఆస్తుల రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్, ఆస్తిపన్ను మదింపు, పట్టాన ప్రగతి, పల్లె ప్రగతి తదితర ఎన్నోవినూత్న పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు. అనంతరం, జీహెచ్ ఎంసీ అడిషనల్ కమిషనర్ సంతోష్ ఆధ్వర్యంలో నగరంలో అమలవుతున్న పలు మున్సిపల్ కార్యక్రమాలను ఈ బృందం పరిశీలించింది.

## ఈ- హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి..

### క్షేత్ర పరిశీలనలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

వేములవాడ, ఏప్రిల్ 27 : ఈ- హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ గంభీరావు పేట మండలం కొత్తపల్లి, గాథ గ్రామంలో పర్యటించి ఈ-హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేపడుతున్న రక్త నమూనాల సేకరణను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.తెలంగాణా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణా హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని చేపట్టిందని దీనికోసం రాజన్న సిరిసిల్ల జిల్లాను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినందున ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పని చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మార్గదర్శకాలకు అనుగుణంగా శాంపిల్ కలెక్షన్ సేకరించాలని, ప్రతీ రిపోర్ట్ నుపారదర్శకంగా నమోదు చేయాలనీ అన్నారు. 18 సంవత్సరాలు నిండిన వారి నుండి రక్త నమూనాలు సేకరించిన అనంతరం ఆ శాంపిల్ ను జిల్లా కేంద్రంలోని తెలంగాణ దయాగ్నోస్టిక్ ల్యాబ్ కు పంపించడం జరుగుతుందని, పరీక్షలు చేసిన తర్వాత తుది ఫలితాలు ఈ-హెల్త్ ప్రొఫైల్ లో పొందుపరచిన అనంతరం ప్రతీ వ్యక్తికి ఒక డిజిటల్ కార్డును అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ హెల్త్ ప్రొఫైల్ పైలెట్ ప్రాజెక్ట్ కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.



## కంటి ఆపరేషన్ కోసం హైదరాబాద్ తరలింపు

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో గతవారం రోజుల పాటు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అందులో 116 మందికి ఆపరేషన్స్ అవసరమని నిర్ణయించారు. వీరిని గత వారం చేసుకున్న 56 మందిని బస్‌లో హైదరాబాద్ ఎం.ఎస్.రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ కి బుధవారం తరలించిన కార్యక్రమములో అధ్యక్షులు జైన రమేష్, జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణా రెడ్డి, యెడమ సంజీవ రెడ్డి, కార్యదర్శి యెడమ మోహన్ రెడ్డి, తొదుపునూరి వెంకట నారాయణ, రేష్మా, నరేందర్ పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైటెక్స్ లో ఏర్పాటు చేసిన ప్లీనరీలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత, జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ తదితరులు.

## గాంధీలో ఏడుగురు ఆర్.ఎం.ఓ.ల నియామకం

**సికింద్రాబాద్, ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో నూతనంగా ఏడుగురు రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్లను (ఆర్.ఎం.ఓ) లను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన నియామక ఉత్తర్వులను వారికి అందచేశారు. ఇంతకు ముందు గాంధీ ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ-1తో కలిపి మొత్తం 25 ఆర్.ఎం.ఓ. శాంక్షన్ పోస్టులు ఉండగా, ఇటీవల జరిగిన మల్టీజోనల్ బదిలీల్లో 15 మంది ఆర్.ఎం.ఓ లు బదిలీపై వివిద దవాఖానలకు వెళ్ళిపోయారు. ప్రస్తుతం నియమించబడిన ఏడుగురితో మొత్తం ఆర్.ఎం.ఓ ల సంఖ్య 17 కు చేరింది. ఏడాది కాంట్రాక్ట్ పద్ధతిలో 8 మందిని ఎంపిక చేయగా, ఏడుగురు ఆర్.ఎం.ఓ లు బుధవారం డ్యూటీల్లో చేరారు. అయితే మరో 8 ఆర్.ఎం.ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. త్వరలోనే మిగిలిన ఆర్.ఎం.ఓ పోస్టుల ఖాళీలను భర్తీ చేస్తామని సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు వివరించారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మేడిపల్లి సత్యం

**మల్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మల్యాల మండలంలో చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ఇటీవల మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన కట్కూరి మహేష్, కలికంటి శేఖర్ ఇటీవలె ప్రమాదవశాత్తు



తాటిచెట్టు పై నుండి పడగా వారి కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆనందరెడ్డి, మాజీ ఎంపీపీ ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ విభాగం అధ్యక్షులు తిరుపతి,నాయకులు లక్ష్మారెడ్డి, ఇమామ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగులో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఎబివిపి ధర్నా

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు పెండింగులో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ వ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో బుధవారం ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ జనగామ జిల్లా కన్వీనర్



ఉల్లెంగుల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 14 లక్షల మంది పేద నిరుపేద విద్యార్థులు స్కాలర్షిప్స్, రియంబర్స్మెంట్ మీద ఆధారపడి చదువుకుంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం అసమర్ధతతో సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల లక్షల మంది విద్యార్థులు విద్య కు దూరమై కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి హృతిక్, కార్తిక్, మనోజ్, హర్షవర్షన్, నితిన్, వంశీ, సందీప్, అరుణ్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రతినిధుల సభ (ప్లినరీ ) తెరాస పార్టీ 21వ ఆవిర్భావ వేడుకల్లో తోటి మున్సిపల్ చైర్పర్సన్స్‌తో పాల్గొన్న మెటపల్లి చైర్ పర్సన్ సుజాత, ధర్మపురి చైర్పర్సన్ సంగి సత్యమ్మ మరియు రాయికల్ ఎంపీపీ సంధ్యా రాణి జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి

### పేద ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నదే

# ప్రతిమ ఫౌండేషన్ లక్ష్యం

**- ప్రతిమ ఫౌండేషన్ బాధ్యుడు డాక్టర్ వికాస్ రావు**

**మేడిపెల్లి/ కథలాపూర్ (ప్రజామంటలు):** పేదప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్న లక్ష్యంతో గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, గ్రామాల అభివృద్ధిలో ప్రతిమ ఫౌండేషన్ రాజకీయాలకు అతీతంగా ముందంజలో ఉంటుందని ప్రతిమ ఫౌండేషన్ బాధ్యుడు డాక్టర్ చెన్నమనేని మేడిపెల్లి నుంచి మన్నేగూడెం వరకు యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఒగ్గు కళాకారుల విన్యాసాలతో, డప్పు చప్పుళ్ళు మధ్య ఆయనకు స్వాగతం పలికారు. అంతకముందు వల్లంపెల్లి గ్రామంలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించారు. అనంతరం కథలాపూర్



వికాస్ రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మన్నెగూడెం గ్రామంలో రూ.12 లక్షల విలువైన అంబులెన్స్ ను బుధవారం గ్రామస్తులకు అందజేశారు. అంబులెన్స్ను ప్రారంభించిన డాక్టర్ వికాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఆపదలో ఉన్న పెద్దవాళ్ళకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇప్పటి వరకు వేములవాడ నియోజకవర్గంలో 9 అంబులెన్సు అందజేశామన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలకు ప్రతిమ ఫౌండేషన్ ద్వారా సేవలందిస్తామని, దీనికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. ఈసందర్భంగా మండలం బొమ్మెన గ్రామంలో ఆనంద రెడ్డి అన్న అకాల మరణంతో మృతిచెందగా ఆయన కుటుంబాన్ని, దూలూరు సర్పంచ్ దయ్య లక్ష్మి నర్సయ్య తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా రెండు కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ, బిజెపి సీనియర్ నాయకులు క్యాతం దశరథ రెడ్డి, మహేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఉప సర్పంచ్, వివిధ గ్రామాల సర్పంచ్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే జయప్రదం చేయండి

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను పురస్కరించుకొని అన్ని రంగాల కార్మికులు, ప్రజలు, రైతులు వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరు మేడే జెండా ఆవిష్కరణలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యదగిరి పిలుపునిచ్చారు. బుధవారం జనగామ మండల




కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో బండిరాజుల శ్రీరాములు అధ్యక్షత జరిగిన సమవేశంలో అయన మాట్లాడుతూ.... కార్మికవర్గ ఐక్యత కు మేడే స్ఫూర్తితో కేంద్ర బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలకు సవరణలు చేస్తూ పెట్టుబడిదారులకు బహుళజాతి కంపెనీల పారిశ్రామికవేత్తలకు యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలు తెస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్నరని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం 8:00 గంటల నుండి 12:00 గంటలకు పని దినాన్ని పెంచి కార్మికులపై అదనపు పని గంటల భారాన్ని మోపి శ్రమదోపిడి చేస్తున్నదని విమర్శించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వ విధానాల ఫలితంగా దేశంలో రాష్ట్రంలో ఉద్యోగ కార్మికులకు భద్రత లేకుండా పోయిందని అన్నారు. అసంఘటిత రంగం కార్మికులకు సామాజిక భద్రత కరువైందని అన్నారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తూ కార్మిక వర్గానికి అండగా పోరాటాలు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్మిక వర్గం మరియు వ్యవసాయ కూలీలు ప్రజలు శ్రమ దోపిడీ తో పాటు సామాజిక అణచివేత వివక్షత కొనసాగుతూనే ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పోత్కనూరి ఉపేందర్, మండల కార్యదర్శి బోడ నరేందర్ నాయకులు మిట్యా నాయక్ బాలరాజు, సికిందర్, దుర్గ ప్రసాద్, ఆనందం, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులను

## పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్

**జనగామ ఏప్రిల్ 26 (ప్రజామంటలు):** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు, ఇతరులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడినా కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్ రావు రైతులను కోరారు. బుధవారం కలెక్టర్



కార్యాలయంలో ఏ.ఓ. ఛాంబర్ ఎదురుగా ధాన్యం కొనుగోళ్ల సమస్యలను పరిష్కరించేందుకు 24 గంటల పాటు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పట్ల ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్నా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి చెప్పాలని తక్షణమే పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో 201 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఇప్పటి వరకు ధాన్యం కొనుగోలు లో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని తేమశాతం పరిశీలిస్తూ కొనుగోలు చేస్తున్నట్లు తెలియజేసారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు, సమస్యలు ఉంటే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. గన్ని బ్యాగుల కొరత రానివ్వమన్నారు. సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా అధికారులు తనిఖీ చేస్తున్నారని, రైతులు ఎలాంటి భయాందోళనకు గురి కారాదని, సమస్యలుంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. టార్పాలిన్ లు అందుబాటులో ఉంచామని తేమశాతం 17 ఉంటే తప్పనిసరిగా వెంటనే కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. రైతులు కూడా తాలు లేని తేమశాతం ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల అధికారిణి రోజారాణి, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### నవీన బోధన పద్ధతులతో చక్కటి ఫలితాలు

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పట్టాల పంపిణీ

**సికింద్రాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** విద్యార్థులను చదువులో ఉత్సాహపరిచే విదంగా నవీన బోధన పద్ధతి విధానాన్ని అవలంబిస్తే చక్కటి ఫలితాలు వస్తాయని కృష్ణవేణి



టాలెంట్ స్కూల్ చైర్మన్ సంగని రాజు అన్నారు. బుధవారం భోలక్పూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ....చిన్నారులకు అర్థమయ్యే విధంగా సులభమైన పద్ధతిలో బోధన చేస్తే వారు గొప్పగా చదవగలుగుతారని స్కూల్ టీచర్లు నిరూపించారని పేర్కొన్నారు. అలాగే డైరెక్టర్ డా.మంచాల శ్రీనివాసులు మాట్లా డుతూ.... సామాన్య, మద్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందచేస్తూ, వంద శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. తల్లిదండ్రుల విశ్వాసాన్ని చూరగొని, ఒక గొప్ప విద్యాసంస్థగా ఈరోజు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నిలిచిందన్నారు. ఈసందర్భంగా యూకేజీ, 5 వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్, పతకాలు, సర్టిఫికెట్లు అందచేశారు. కార్యక్రమంలో జోనల్ ఇంచార్జీ సంపత్ రావు, హెడ్మాస్టర్ జ్యోతి, విజయ్, ఐలయ్య, సంపూర్ణ, పుష్పలత, బి.ప్రసాద్, నాగమల్లేశ్వరీ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈసందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రమ్స్ అందరిని ఆకట్టుకున్నాయి.



## వసంత రమేష్ షష్టి పూర్తి, అన్నదానం

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** జనగామ పట్టణానికి చెందిన వసంత రమేష్ షష్టిపూర్తి సందర్భంగా వారి కుమారులు వినయ్ సాగర్, ప్రణయ్ సాగర్ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జనగామ రైల్వే స్టేషన్ వద్ద నిలువ నీడలేని నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాల వద్ద అన్నదానం చేశారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారులు వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ.... నిరంతరం సామాజిక సేవ కార్యక్రమంలో ముందుండి నడిపిస్తున్న టీమ్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ టీమ్ సభ్యులు కోయ్యడ రవి, కొయ్యడ నాని గోగుల మోహన్, శీను, అంబాల శివనాద్ గౌడ్, లకన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కళాశాల కు స్వచ్ఛత అవార్డు

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ విద్యా సంస్థ మరియు కళాశాల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆరు సూత్రాల ఆధారం నిర్వహించిన సర్వేలో జిల్లా కేంద్రం లోని ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్వచ్ఛత అవార్డు పొందిన సందర్భంగా బుధవారం ప్రిన్సిపాల్ డా.



అశోక్ కళాశాల విద్యాశాఖ కమీషనర్ నవీన్ మిట్టల్ చేతుల మీదుగా అవార్డు తో పాటు రూ. 5000 నగదు రివార్డ్ అందజేశారు. ప్రిన్సిపాల్ ను అభినందించారు.



జగిత్యాల జిల్లా తిమ్మాపూర్ లో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఎగురవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు కల్లూరి హరీష్ కుమార్, పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో, టిఆర్ఎస్ అవతరణ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన గ్రామ శాఖ అధ్యక్షుడు తోకల శేఖర్. పాల్గొన్న సర్పంచ్, ఎంపీటీసీ, గ్రామ టిఆర్ఎస్ నాయకులు



తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైటెక్స్ లో ఏర్పాటు చేసిన ప్లీనరీలో పాల్గొన్న రుద్రంగి మండల జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, గెంటే ప్రశాంత్, ఉప్పులూటీ గణేష్ తదితరులు

## తెరాస పార్టీ ఆవిర్బావ దినోత్సవం చౌటపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో 'ఇఫ్తార్ విందు'

**గొల్లపల్లి ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ 21 వ ఆవిర్బావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రంజాన్ పవిత్ర మాసమ్ సందర్భంగా గొల్లపెల్లి మండల కేంద్రంలో ముస్లిమ్ సోదరులకు మండల ప్రదాన కార్యదర్శి చౌటపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ యంపిపి ఆవుల సత్తయ్య, మండల %డ% జెడ్పి కో అప్షన్



మహ్మద్ అలి, అంజాద్ సీనియర్ నాయకులు కనుకుట్ల లింగారెడ్డి, పల్లె నల్లగొండమ్ గౌడ్, వార్డు సభ్యులు గురిజెల బుచ్చిరెడ్డి, నాయకులు బారిఖాన్, చెవులమద్ది హన్మాండ్లు, చెవులమద్ది విక్రమ్, జెరిపోతుల నరేష్, గంగాదర నరేష్, చెవులనద్ది రాజయ్య, బొల్లారం ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ వెంచర్లపై
# చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం లో ప్రభుత్వ అనుమతి లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇష్ట రాజ్యాంగ పాట్లు పెట్టుతు ప్రభుత్వ ఆదాయానికీ గండికొట్టుతున్నారు అని శివసేన పార్టీ ఆరోపిస్తుంది.



పట్టణం లో నలు దిక్కుల ఎకురాల కొద్ది పాట్లు పెట్టి అమ్ముతున్నా మున్సిపల్ అధికారులకు మరియు పాలకవర్గనికి పట్టింపు లేదు, మున్సిపల్ లోని ప్రజాప్రతినిధులే రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా అవతార మెత్తి ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు. ప్రజలు నమ్మికొని ఓట్లు వేసి గెలిపిస్తే నట్టేట ముంచుతున్నారు. పాలకవర్గానికి మున్సిపల్ ఆదాయం మరియు అభివృద్ధి మీద పట్టింపు లేదు. కేవలం ప్రజల సొమ్ము ను జేబులు ని%శీ%పుకోవడానికి మాత్రమే పని చేస్తున్నారు అని ఆరోపించారు. ఈ అక్రమ లేవట్ల పై అనేక సార్లు మున్సిపల్ అధికారాలకు పిర్యాదు చేసిన కనీసం పట్టించుకునే పరిస్థితి లేదు అని కనీసం ఇప్పటికైన అధికారులు పట్టించుకొని అనుమతి లేని పాట్ల పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో శివసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ అయిలేని మల్లికార్జున రెడ్డి, నాయకులు గుగులోతు భాస్కర్ నాయక్, రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించిన ప్రగతి పాఠశాల

**రాయికల్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** పట్టణంలోని ప్రగతి పాఠశాలలో "ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే" సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా పూర్వ ప్రాథమిక విద్యార్థులలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించేలా ఆకర్షణీయమైన వేదిక మీద మెడల్స్ బహుమతి ప్రధానం చేశారు దీనితోపాటు నర్సరీ నుండి తొమ్మిదవ తరగతి వరకు గల ప్రతి క్లాస్ నుండి మొదటి మూడు ర్యాంకులకు



మెడల్స్, సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బాలె శేఖర్, జయశ్రీ, డైరెక్టర్ నిఖిల్ కుమార్ మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెరాస 21వ ప్లీనరీలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా తెరాస అధ్యక్షులు మెటుపల్లి ఎమ్మెల్యే విద్యా సాగర్ రావు, జెడ్పి చేర్పర్సన్ దావ వసంత, మాజీ ఎమ్మెల్యే ఎర్రవెల్లి మోహన్.

## మే 6న రాహుల్ సభ, ప్రాంగణం పరిశీలన

**జనగామ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** మహిళ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మే 6వ తేదీ రోజున జరిగే ఆర్ట్స్ కాలేజీలో జరిగే రాహుల్ గాంధీ రైతు సంఘర్షణ సభ కోసం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తో కలసి జనగామ జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిరా సభా ప్రాంగణాన్ని పరిశీలన చేశారు. అనంతరం డిసిసి భవన్లో పత్రికా సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు



నీలం పద్మ, ములుగు మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనలక్ష్మి, వరంగల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, హన్మకొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, మహబూబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధ, వివిధ మండల మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తెరాస 21వ ప్లీనరీలో.... రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో నవోదయ విద్యా సంస్థలను, వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టిన విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి





## కన్నుల పండువగా
# తెరాస ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణ 20వ వార్డులో













టిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని 20వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, సంక్షేమ పథకాల ప్రజల చేరువయ్యేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ సీనియర్ నాయకులు కుడిక్యాల సర్వేశ్వర్, చెట్ పెల్లి సుధాకర్, మెరుగు లక్ష్మీ నారాయణ, ఆకుబత్తిని మనోజ్, రాచర్ల సాయి ప్రణీత్, గజేంజి రాజేశం, జయంత్ నేత తదితరులు పాల్గొన్నారు.

**కథలాపూర్ మండల వ్యాప్తంగా......**

కథలాపూర్ మండల వ్యాప్తంగా టీఆర్ఎస్ పార్టీ 21వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కథలాపూర్, తాండ్రియాల, కలికోట, పోతారం, తక్కళ్ళపెల్లి, ఊట్పెల్లి, పెగ్గెర్ల లో కన్నుల పండువగా జరిగాయి. ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు గులాబీ జెండాలను ఆవిష్కరించారు. కార్యకర్తలకు, తెలంగాణ ప్రజలకు పార్టీ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు.

**సికింద్రాబాద్ లో.....**

సికింద్రాబాద్ బన్సీలాల్ పేట డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కుర్మ హేమలత ఆధ్వర్యంలో నిర్వహించిన తెరాస ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ పట్టణం 16వ డివిజన్ లో....**

కరీంనగర్ పట్టణం 16వ డివిజన్ లో టీఆర్ఎస్ జెండా ఎగురవేసిన డివిజన్ అధ్యక్షులు గడ్డం శ్రీరాములు, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్.
కరీంనగర్ పట్టణం లో టీఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసిన కార్పొరేటర్ మెచినేని వనజ -అశోక్ రావు, తెరాస అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు

**కరీంనగర్ 11 వ డివిజన్ లోని మీసేవ కార్యాలయంలో.....**

టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. పాల్గొన్న కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల లింగయ్య, కొలకాని నర్సయ్య, రెడ్డి సంఘం అధ్యక్షులు గుర్రం భాస్కర్ రెడ్డి, మోహన్ రావు తదితరులు.
కరీంనగర్ జిల్లా రూరల్ కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామం లో పార్టీ జెండా ఎగరవేసిన టీఆర్ఎస్ శ్రేణులు.....

**తిమ్మాపూర్ మండల కేంద్రంలో....**

టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాలలో పాల్గొన్న తిమ్మాపూర్ మండల ఎంపీపీ కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి..

**తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో....**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నుస్తులాపూర్ చౌరస్తాలో గులాబీ జెండా ఎగరవేసిన టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు.

**కొడిమ్యాల మండల కేంద్రంలో......**

కొడిమ్యాల మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు

**మానాల గ్రామంలో....**

రుద్రంగి మండలం మానాల గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన గ్రామ శాఖ అధ్యక్షుడు నాయిని రాజేశం.

**హుస్నాబాద్‌లో.....**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెరాస 15 వ వార్డు లో టిఆర్ఎస్ జెండాను ఎగురవేసిన మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకన్న











**చిల్పూర్‌లో.....**

చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామం లో టిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసిన గ్రామ శాఖ అధ్యక్షులు గాలి ప్రవీణ్ సర్పంచ్ లోడేం రజిత రవీందర్, ఎంపీటీసీ మారబోయిన ఎల్లమ్మఎల్లయ్య.

**రాయికల్‌లో.....**

రాయికల్ పట్టణంలో శివాజీ విగ్రహం దగ్గర టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి, కన్నక మహేందర్, పటేల్ గంగారెడ్డి, నీలి రమేష్ మర్రిపెల్లీ సత్యనారాయణ, సుతారి తిరుపతి, కల్లెడ గణేష్, అమిత్, లక్ష్మణ్, మరియు పార్టీ కార్యకర్తలు

## స్కాలర్షిప్‌లను విడుదల చేయాలని
# మంత్రి ఇళ్లు ముట్టడి

**కరీంనగర్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఎబివిపి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 3,289 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ లో మంత్రి గంగుల కమలాకర్ ఇల్లు



ముట్టడించారు. అనంతరం విద్యార్థులను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ మల్యాల రాకేష్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో 3289 కోట్ల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న బోధన బోధనేతర సిబ్బంది నియామకాలు చేపట్టాలి మెడికల్ పీజీ కౌన్సెలింగ్ లో సీట్ల బ్లాక్ దందాపై సిబిఐ విచారణ జరిపించాలి. అఖిల భారత మెడికల్ పీజీ మాప్ అప్ రౌండ్ లో పాల్గొని సీట్లు నష్టపోయిన విద్యార్థులకు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సూచన మేరకు సీట్లు కేటాయించాలి. సంక్షేమ, గురుకుల, మైనారిటీ వసతి గృహాల్లో తరచూ ఫుడ్ పాయిజన్, ప్రమాదాలు, మౌళిక వసతులతో హాస్టల్స్ లో నెలకొన్న అన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. అలాగే వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్ కో కన్వీనర్ రంజిత్, సిరిసిల్ల జిల్లా కన్వీనర్ వంగ వంశి, నగర కార్యదర్శి అంజన్న, జోనల్ ఇంచార్జీ విష్ణు, నందు, శ్రీ వర్ధన్, ప్రమోద్, అరవింద్, సమిత్, వేణు, నాగరాజు, మహిళా కార్యకర్తలు ప్రవలీక, సౌమ్య, దివ్య, మమత తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# దళిత సర్పంచ్ భర్తపై దాడి

**రాయికల్ ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** రాయికల్ మండలం కిష్టంపెట్ గ్రామంలో సర్వే నెంబర్ 153 లో గలా ప్రభుత్వ భూమిలో గత కొన్ని సంవత్సరాల నుండి ప్రజల సౌకర్యార్థం వడ్ల కొనుగోలు కేంద్రం నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి భూమిని కొందరు అక్రమార్కులు అనగా కోల రవితేజ, కోల రాజు కుమార్, చల్ల రాజం మరియు చల్ల నర్సయ్యలు అక్రమంగా కబ్జా చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఇట్టి విషయం లో గ్రామ ప్రజలందరూ కలిసి తహశీల్దార్ మరియు పై అధికారులకు పలు మార్లు విన్నవించగా, వారు స్పందించి హద్దులు నిర్ణయించి, ఖనీలు పాతడం జరిగింది. ఇట్టి భూమిని నిన్న ప్రజలు చదును చేయడానికి వెళ్లగా పై అక్రమార్కులు ఆపివేసినారు. ఇట్టి విషయం పై తహశీల్దార్ ను సంప్రదించగా వారు ఈ రోజు అనగా తేదీ 26.04.2022 మంగళవారం రోజున ఉదయం 11 గంటలకు ప్రజల సమక్షంలో ఇట్టి ప్రభుత్వ భూమి వద్దకు వచ్చి ప్రజలతో చర్చించుచుతుండగా దళిత సర్పంచ్ భర్త అయిన జానా గోపిపై, పై నలుగురు



వ్యక్తులు కులం పేరుతో దూషిస్తూ దాడి చేసినారు. ఇట్టి విషయం పై స్థానిక రాయికల్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయడం జరిగింది. దాడి చేసిన పై వ్యక్తులను కఠినంగా శిక్షించాలని గ్రామస్థులు కోరారు.



చేనేత వస్త్రాలపై, ముడి సరుకులపై జిఎస్టీని పూర్తిగా తొలగించాలని తెరాస ప్లీనరీలో తీర్మానం ప్రవేశపెట్టిన ఎమ్మెల్సీ ఎల్. రమణ



# కలెక్టర్‌కు పెన్షనర్ల వినతులు

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** కోరుట్ల డివిజన్ కేంద్రంలో పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సంఘాల కు ప్రభుత్వ స్థలం, సంఘాల భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరుకు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు సిఫార్సు మేరకు ఆ డివిజన్ సంఘాల ప్రతనిధులు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ రవిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవిని కోరుట్ల డివిజన్ పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ సంఘాల ప్రతినిధులు పుష్ప గుచ్చాలు అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పెన్షనర్స్, సీనియర్ సిటిజన్స్ సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిషెట్టి విశ్వనాథం, కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానంద, కార్యదర్శి రాజ్ మోహన్, ఉపాధ్యక్షుడు సైఫోద్దిన్, కోశాధికారి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలేవైనా గెలుపు తెరాస దే

**జగిత్యాల ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఉద్యమాల పురిటిగడ్డ జగిత్యాల జిల్లాలో ఇక రాబోయే ఏ ఎన్నికలు అయినా గెలుపు తెరాస దే నని తెరాస సీనియర్ నాయకుడు,1969 ఉద్యమకారుడు హరి అశోక్ కుమార్ అన్నారు. బుధవారం



జగిత్యాల పట్టణ 35 వార్డులో తెరాస 21 వసంతాల ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.... నీళ్ళు, నిధులు సాధించి నియామకాలు లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో బంగారు తెలంగాణే లక్ష్యంగా సాగుతున్నామని, దేశానికి దిక్సూచి లా ఉండే ఎన్నో పథకాలను అమల్లోకి తెచ్చారనీ వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఎల్గందుల శేఖర్, మహిళా అధ్యక్షురాలు సింగం పద్మ, నాయకులు బోలుసాని శ్రీనివాస్, గౌరిషెట్టీ బాల ప్రసాద్, సుధాకర్, సింగం భాస్కర్, శ్రీదర్, పుప్పాల కిషోర్ కుమార్, సంజిత్ బూస లత, పిన్నం శెట్టి మాధురి, తెరాస యువజన, విద్యార్థి, మహిళా, కమిటీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మే, జూన్ నెలల్లో కరోనా విజృంభించే అవకాశం

### గాంధీ సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు

**సికింద్రాబాద్, ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** రానున్న మే, జూన్ నెలల్లో కరోనా తీవ్రత పెరిగే అవకాశం ఉందని, దాంతో పాజిటివ్ బాధితుల సంఖ్య పెరిగే ఛాన్స్ ఉందని గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ.రాజారావు తెలిపారు. పూర్తిగా కోవిడ్ పోనందున ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటించాలని, మాస్కు, శానిటైజర్ వాడాలని కోరారు. అయితే ఫోర్త్ వేవ్ వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఉన్న డెల్టా, ఒమిక్రాన్, ఎక్స్ఈలు సబ్ వేరియంట్ లని, వీటి ప్రభావం తక్కువగా ఉంటుందని, కరోనా కొత్త వేరియంట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. రూపాంతరం చెందిన కరోనా వైరస్ కొత్త వేరియంట్లు ప్రతి 6 నెలలకొకసారి పుట్టుకొస్తాయని, ఇలాగే థర్డ్ వేవ్ లో వచ్చిన కొత్త వేరియంట్ ఒమిక్రాన్ బలహీనపడి అంతగా ఎఫెక్ట్ చూపించలేదన్నారు. గత నెల రోజులుగా గాంధీ ఆసుపత్రిలో కరోనా పాజిటివ్ పేషంట్ల సంఖ్య కేవలం సింగిల్ డిజిట్ కే పరిమితమైందని, బుధవారం ఒక్క కేసు అడ్మిట్ కావడంతో పాజిటివ్ పేషంట్ల సంఖ్య 5 కు చేరిందన్నారు. ఈ ఐదురుగు పాజిటివ్ పేషంట్లకు ట్రీట్మెంట్ అందిస్తున్నామని, అందరి హెల్త్ కండిషన్ స్టేబుల్ గా ఉందని ప్రొ. రాజారావు పేర్కొన్నారు.



# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 27 (ప్రజామంటలు):** ఇబ్రహింపట్నం మండలం వర్షకొండ లో నిరుపేద కుటంబానికి చెందిన తులసి పద్మ అనారోగ్యంతో ఇటీవల ఆపరేషన్ చేయడం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్ పల్లి వారు ఆర్థికంగా బాధపడుతున్న ఆ కుటుంబాన్ని పరామర్శించి, 25 కిలోల



బియ్యాన్ని మరియు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూర్గి శ్రీనివాస్ , మనిదీప్, మనోజ్, నగేశ్ ఉన్నారు.



హైటెక్స్ లో ఏర్పాటు చేసిన ప్లీనరీలో పాల్గొన్న మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్

## పర్యాటక ప్రాంతాల ప్రాచుర్యానికి

# అంబాసిడర్‌గా పనిచేస్తా

**పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి రోడ్ మ్యాప్ సిద్ధం చేయాలి**

**పర్యాటకప్రాజెక్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి రోజా సూచన**

**అమరావతి,ఏప్రిల్27:** రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలకు దేశ, విదేశాల్లో మంచి ప్రాచుర్యం కల్పించేందుకు ప్రత్యేక అంబాసిడర్‌గా పనిచేస్తాని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. అందుకై పర్యాటక ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించడమే కాకుండా అక్కడి సమస్యల పరిష్కారానికి, ఆయా ప్రాంతాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేస్తా నన్నారు. అందుకు తగ్గట్టుగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి వాటి అమలుకు పూర్తి స్థాయిలో సహకరించాలని పర్యాటక శాఖ అధికారులను ఆమె కోరారు. బుధవారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖల అధికారులతో మంత్రి సమావేశమై ఆయా శాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రంలో పర్యాటకరంగం అభివృద్ధికి ఇప్పటికే చేపట్టిన ప్రాజక్టుల పనులను వేగవంతం చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ప్రాజక్టులను చేపట్టేందుకు కార్యాచరణ ప్రణాళిలను రూపొందించాలని, అందుకు అవసరమైన నిధులను సమకూర్చి వాటి అమలుకు కృషిచేస్తానన్నారు. దేశ, విదేశాల నుండి పర్యాటకులు రాష్ట్రానికి పెద్ద ఎత్తున తరలి వచ్చేందుకు అవసరమైన వాయు, రోడ్డు, రైలు రవాణా సౌకర్యాలను కల్పించే అంశంపై అధికారులు దృష్టి సారించాలని, రాష్ట్రంలోని ఏయే పర్యాటక ప్రాంతాలకు ఎటువంటి రవాణా సౌకర్యాలు అవసరమో గుర్తించి, తన దృష్టికి తెస్తే వాటి కల్పనకు తన వంతు కృషిచేస్తాన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న సాహిత్య అకాడమీ, మ్యూజిక్, డ్యాన్సు అకాడమీ, నాటక అకాడమీ, విజ్యువల్ ఆర్ట్సు అకాడమీ, జానపద కళల అకాడమీ, హిస్టరీ అకాడమీ, సైన్సు అండ్ టెక్నాలజీ అకాడమీల చైర్ పర్సన్లు చేసిన పలు విజ్ఞప్తులకు మంత్రి స్పందిస్తూ అన్ని అకాడమీల చైర్ పర్సన్లకు అవసరమైన అన్ని సౌకర్యాలను సమకూర్చుతామన్నారు. అకాడమీల వారీగా నిర్ధేశించిన కార్యక్రమాలన్నీ క్షేత్రస్థాయిలో పెద్ద ఎత్తున అమలు చేయడంతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను, కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు ఈ అకాడమీలు కృషి చేయాలని ఆమె కోరారు. విజయవాడలో ఏర్పాటు చేస్తున్న బిర్లా ప్లానిటోరియం కార్యకలాపాల్లో సైన్సు అండ్ టెక్నాలజీ అకాడమీ చైర్ పర్సన్ ను కూడా భాగస్వామ్యులను చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కళాకారులు అందరికీ గుర్తింపు కార్డులు జారీ చేయాలని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ ఎం.డి.ప్రభాకర రెడ్డి ని మంత్రి అదేశించారు. అదే విధంగా ప్రతి పాఠశాలలోను, కళాశాల లోనూ క్రీడా తరగతులను నిర్వహించే విధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించి అమలు పర్చే విధంగా పి.టి.లను భాగస్వాములను చేయాలని మంత్రి ఆదేశించారు. ఎస్.ఎస్.డి.సి. మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రంలోని మరికొన్ని క్రీడలకు గుర్తింపు వచ్చేలా చర్యలు తీసుకోవాలని క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర క్రీడా ప్రాదికారిక సంస్థ



చేసే విధంగా మార్గదర్శకాలను రూపొందించి జిల్లా కలెక్టర్లు అందరికీ కమ్యునికేట్ చేయాలని సాంస్కృతిక శాఖ అధికారులకు ఆమె సూచించారు. రాష్ట్ర విభజన వల్ల పలు ప్రముఖ క్రీడా ప్రాంగణాలను, క్రీడల అభివృద్ధికి అవసరమైన పలు సంస్థలను, మౌలిక వసతులను ఆంధ్రప్రదేశ్ కోల్పోయిందని రాష్ట్ర క్రీడా ప్రాధికారిక సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆందోళన వ్యక్తం చేయడంపై మంత్రి స్పందిస్తూ ప్రభుత్వ ప్రైవేటు బాగస్వామ్యంతో క్రీడ ప్రాంగణాల అభివృద్ధికి చేపట్టిన పనులను వేగవంతం చేయాలని, అన్ని పాఠశాలల్లో, కళాశాలల్లో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి పర్చడంతో పాటు క్రీడా క్లబ్ లను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన చర్యలను వేగవంతం చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అరేమండ వరప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ వంగపండు ఉష, సాంస్కృతిక శాఖ స్పెషల్ సి.ఎస్. డా.రజత్ బార్గవ, క్రీడలు యువజన సర్వసుల శాఖ ప్రధాన కార్యదర్శి వాణి మోహన్, శాప్ ఎం.డి.ప్రభాకర రెడ్డి, సాంస్కృతిక శాఖ సి.ఇ.ఓ. మల్లికార్జున రావు తదితరులతో పాటు సాహిత్య అకాడమీ, మ్యూజిక్, డ్యాన్సు అకాడమీ, నాటక అకాడమీ, విజ్యువల్ ఆర్ట్సు అకాడమీ, జానపద కళల అకాడమీ, హిస్టరీ అకాడమీ మరియు సైన్సు అండ్ టెక్నాలజీ అకాడమీల చైర్ పర్సన్లు, పర్యాటక, సాంస్కృతిక, క్రీడ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో ఎన్టిటిపిఎస్ స్టేజ్ -5 పూర్తి చేయాలి

**కృష్ణపట్నం స్టేజ్ -2 ప్లాంట్ నిర్మాణం వేగవంతం**

**ఈ రెండు ప్లాంట్ల ద్వారా 1600 మెగావాట్ల అదనపు విద్యుత్**

**కొత్త హైడల్ ప్రాజెక్ట్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం**

**ప్రజలకు మెరుగైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యం**

**దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత తీవ్రంగా ఉంది**

**ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనరాష్ట్రంలోనే విద్యుత్ కోతలు తక్కువ**

**అధికారులతో సమీక్షలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**అమరావతి,ఏప్రిల్27:** విద్యుత్ కొరతను తీర్చే అంశంలో కొత్త విద్యుత్ ప్రాజెక్టులను వేగవంతం చేయాల్సి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ కొరత తీవ్రంగా ఉందని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే విద్యుత్ కోతలు తక్కువని మంత్రి వివరించారు. సచివాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి ఈ అంశంపై సమీక్షించారు. ఏపీలో కొత్త విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణ పురోగతిపై మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరో మూడు నెలల్లో ఎన్టీపిఎస్ స్టేజ్ -5 పూర్తి చేయాలని మంత్రి ఆదేశాలిచ్చారు. కృష్ణపట్నం స్టేజ్ 2 ప్లాంట్ నిర్మాణం వేగవంతం చేయాలని సూచించారు. రెండు ప్లాంట్లు వినియోగంలోకి వస్తే ప్రస్తుత సామర్ధ్యానికి అదనంగా 1600 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుందని మంత్రి అన్నారు. కొత్త హైడల్ ప్రాజెక్ట్ ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచనలు ఇచ్చారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న విద్యుత్ ప్రాజెక్ట్‌లను సకాలంలో పూర్తి చేయాలని ఎపి జెన్కో అధికారులను ఆదేశించారు. దేశ వ్యాప్తంగా విద్యుత్ సంస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పంజాబ్, మహారాష్ట్ర, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో కూడా తీవ్ర విద్యుత్ కోతలను అమలు చేస్తున్నారు. మన రాష్ట్రంలో కూడా విద్యుత్ ఉత్పత్తిలో లోటు ఉంది. అయినా కూడా ప్రజలకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో విద్యుత్ కోతల విధింపును తక్కువగానే విధిస్తున్నాం. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చాలి. కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాల్సిన బాధ్యత ఇంధన శాఖపై ఉంది. సీఎం జగన్ ఎంతో నమ్మకంతో మనకు ఈ బాధ్యతను అప్పగించారు. ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మెరుగైన విద్యుత్‌ను అందించాలి. ఇందుకోసం విద్యుత్ రంగంలోని అధికారులు శ్రద్ద తీసుకోవాలన్నారు. కృష్ణపట్నం, ఎన్ టిటిపిఎస్ థర్మల్ స్టేషన్లలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న 800 మెగావాట్ల సామర్థ్యం వున్న ప్లాంట్ లను సత్వరం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. ఈ రెండు ప్లాంట్లు వినియోగంలోకి వస్తే 1600 మెగావాట్ల విద్యుత్ సమకూరుతుంది. ఎన్ టిటిపిఎస్ లో స్టేజ్ -5 ఎ÷-లాంట్ పనులు తుది దశకు చేరుకున్నాయి. మూడు నెలల్లో ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేయాలి. వెంటనే 800 మెగావాట్ల విద్యుత్ ఎస్డిఎస్టిపిఎస్ కృష్ణపట్నం థర్మల్ ప్రాజెక్ట్ ద్వారా 1600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాష్ట్రంలో థర్మల్ పవర్ ప్లాంట్ల ద్వారా మొత్తం 5010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. జలవిద్యుత్ ఎ÷-లాంట్ల ద్వారా మొత్తం 1774 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. మరో రెండు సోలార్ ప్రాజెక్ట్ ల ద్వారా 405 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.



ఉత్పత్తి అందుబాటులోకి వస్తుంది. అలాగే కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ ను కూడా జాప్యం లేకుండా పూర్తి చేయాలి. ఈ రెండు ప్లాంట్ల విషయంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్దంగా ఉంది.

ప్రాధాన్యతగా ఈ ప్లాంట్ల నిర్మాణంను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. పోలవరం, సీలేరు జల విద్యుత్ ప్రాజెక్ట్ లలో జరుగుతున్న పనులను కూడా వేగవంతం చేయాలి. ఈ రెండు ప్రాజెక్టల ద్వారా అదనంగా రాష్ట్రానికి జల విద్యుత్ రూపంలో 1190 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి వస్తుంది. థర్మల్ విద్యుత్ కన్నా జల విద్యుత్ ఉత్పత్తికి వ్యయం కూడా తక్కువ అవుతుంది. ఈ మేరకు ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన అటవీ, పర్యావరణ, జలవనరుల అనుమతుల పక్రియను పూర్తి చేయాలి. ఎక్కడైనా పెండింగ్‌లో ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురండి. కేంద్రంతో సంప్రదించి అవసరమైన అనుమతులను తీసుకువస్తాం. రాష్ట్రంలో ఎన్టిటిపిఎస్ స్టేజ్ 1 నుంచి స్టేజ్ 4 వరకు మొత్తం 1760 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. రాయలసీమ టిపిపి స్టేజ్ 1 నుంచి స్టేజ్ 4 వరకు మొత్తం 1650 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. పోలవరం ప్రాజెక్ట్ ద్వారా 960 మెగావాట్ల జలవిద్యుత్ ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనులు జరుగుతున్నాయి. 2024-25 నాటికి విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలనే లక్ష్యంతో పనులు ముమ్మరం చేస్తున్నాం. లోయర్ సీలేరు నుంచి 230 మెగావాట్ల జల విద్యుత్ ను 2024-25 నాటికి ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నాం. 800 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కృష్ణపట్నం స్టేజ్ -2 నిర్మాణంకు ఇప్పటి వరకు మొత్తం 7705.14 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఈ ఎ÷-లాంట్ కు మహానది కోల్ ఫీల్డ్స్ నుంచి 3.548 మిలియన్ టన్నుల కోల్ లింకేజీకి అనుమతులు లభించాయి. 2021 నవంబర్ లోనే యూనిట్ సింక్రనైజేషన్ ప్రారంభించాం. గతనెలలో ట్రయల్ ఆపరేషన్స్ ను విజయవంతంగా నిర్వహించాం. ఎన్టిటిపిఎస్ 5వ స్టేజ్ నిర్మాణం కోసం ఇప్పటి వరకు రూ.6308.62 కోట్లు వ్యయం చేశాం. అతి త్వరలోనే ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసి, విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభిస్తామని అన్నారు. సమీక్షా సమావేశంలో ఇంధన శాఖ కార్యదర్శి బి.శ్రీధర్, డిప్యూటీ సెక్రటరీ కుమార్ రెడ్డి, జెన్కో డైరెక్టర్ థర్మల్ చంద్రశేఖర్ రాజు, డైరెక్టర్ ÷నాన్స్ వెంకటేశ్వరరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నాగార్జున వర్సిటీలో 7,8 తేదీల్లో జాబ్‌మేళా

పోస్టర్‌ను ఆవిష్కరించిన విజయసాయి

**అమరావతి,ఏప్రిల్27:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మే 7,8 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరపనున్న జాబ్ మేళా పోస్టర్‌ను ఎంపీ విజయసాయిరెడ్డి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు అంబటి రాంబాబు, మేరుగ నాగార్జున, కారుమూరి నాగేశ్వర రావు, ఎమ్మెల్సీలు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, లేళ్ల అప్పిరెడ్డి, కల్పల తారెడ్డి, ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి హాజరయ్యారు. జాబ్‌మేళా పోస్టర్ విడుదల సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మదిలో మెదిలిన ఆలోచనే ఈ జాబ్ మేళా. సీఎం జగన్ ఆదేశాల మేరకే తిరుపతి, విశాఖలో తొలి రెండు విడతల్లో జాబ్ మేళా నిర్వహించాం. మూడో విడతగా నాగార్జున యూనివర్సిటీలో ఈ జాబ్ మేళా మే 7,8 తేదీల్లో జరుగుతుంది. ఇప్పటివరకు తిరుపతి, విశాఖలో 10వేల ఉద్యోగాలు టాగంట్ పెట్టుకుంటే 30వేల ఉద్యోగాలు వచ్చాయి. విశాఖలో 23వేల మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఏఎన్‌యూలో జరిగే మేళాలో 148 కంపెనీలు, 70 వేల మంది నిరుద్యోగులు రిజిస్టర్ అయ్యారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ రంగంలో 4 లక్షల వరకు ఉద్యోగాలిచారు. ఇప్పుడు ప్రైవేటు రంగంలోనూ ఉద్యోగాల కల్పనకు ఈ జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాం. ఎంపికైన విద్యార్థుల ముఖాల్లో కొత్త కాంతులు కనిపించడం ఆనందంగా ఉంది. సంక్షేమ పథకాలతో పాటు పారిశ్రామిక, సేవా, వ్యవసాయ రంగంలో సమానంగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాం. రాబోయే రెండేళ్లలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహిస్తాం.. ముఖ్య మంత్రి ఆశయాన్ని నెరవేరుస్తాం' అని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.



తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావం సందర్భంగా ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును కలిసి శుభాకాంక్షలు తెలిపిన కథలాపూర్ మండల నాయకులు. ఇన్‌సెట్‌లో జెడ్పీటీసీ నాగం భూమయ్య, ఏ.ఎం.సి చేర్మేన్ వర్ధినేని నాగేశ్వరరావు, ఎంపిపి జవ్వాజి రేవతి గణేశ్, మండల తెరాస అధ్యక్షుడు గడీల గంగ ప్రసాద్, తదితరులు

# మట్టి తవ్వకాల కేసులో కొత్త ట్విస్ట్

**అడ్డుకున్న ఆర్‌ఐపై లంచం కేసు**

**వివిధ సెక్షన్ల కిద పోలీసులు కేసు నమోదు**

**రివర్స్ గేర్ ప్రభుత్వం అంటూ లోకేశ్ విమర్శలు**

**విజయవాడ,ఏప్రిల్27:** కృష్ణాజిల్లా గుడివాడ అర్ఐ అరవింద్‌పై దాడి కేసులో కొత్త ట్విస్ట్ నెలకొంది. గుడివాడ మండలం మోటురులో అక్రమ తవ్వకాల కేసు మరో మలుపు తిరుగుతోంది. ఆర్ఐ అరవింద్ లక్ష రూపాయల నగదు డిమాండ్ చేసినట్లు గంటా లక్ష్మణ్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా గుడివాడ రూరల్ పోలీసులు ఆర్ఐ పై 323, 506, 384, 511 ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గ్రామస్తులు మట్టి కావాలని కోరగా తన స్థలంలోని మట్టిని తవ్వి వారికి పంపే విషయంపై ఆర్ఐతో మాట్లాడానని, మట్టిని తవ్వి, రవాణా చేసినందుకు తనకు లక్ష రూపాయలు ఇవ్వాలని ఆర్ఐ డిమాండ్ చేశారని, తాను ఏప్రిల్ 23న నగదు ఇస్తానని ఒప్పుకున్నట్లు గంటా లక్ష్మణ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 21 అర్ధరాత్రి 11.45 గంటలకు మట్టిని తవ్వుతుండగా హఠాత్తుగా ఆర్ఐ అరవింద్ ఘటనా స్థలానికి వచ్చి నగదు డిమాండ్ చేశారని .. తమను భయపెట్టారని తెలిపారు. డబ్బులివ్వకపోతే తవ్వకాలను నిలిపివేయాలని బెదిరించినట్లు ఫిర్యాదులో తెలిపారు. తాను శనివారం నగదు ఇస్తానని ఆర్ఐ కి చెప్పినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. ఆర్ఐ ఉద్దేశపూర్వకంగానే సంఘటనా స్థలానికి వచ్చారని.. తనను బెదిరించారని గంటా లక్ష్మణ్ తెలిపారు. సంఘటన ఈనెల 21వ తేదీ అర్ధరాత్రి జరగ్గా.. పోస్టు ద్వారా ఈ నెల 24న ఫిర్యాదు అందిందని పోలీసులు తెలిపారు. ఇప్పటివరకు దాడి సూత్రధారి గంటా సురేష్‌ను పోలీసులు అరెస్ట్ చేయలేదు. దాడికి గురైన ఆర్‌ఐపైనే కేసు నమోదు కావడంతో.. ఉద్యోగ సంఘాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. ఇదిలావుంటే జగన్ రివర్స్ పాలనలో బాధితులపైనే అక్రమ కేసులు పెడుతున్నారని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గుడివాడలో మట్టి మాఫియాను అడ్డుకున్న రెవెన్యూ అరవింద్‌పై కేసులు పెట్టడంపై ఆయన స్పందించారు. గుడివాడలో మట్టి అక్రమ రవాణాను అడ్డుకున్నారనే అక్కసుతో ఆర్‌ఐపై లంచం డిమాండ్ చేశారని అక్రమ కేసు పెట్టారని లోకేష్ మండిపడ్డారు. అధికారుల మనోధైర్యాన్ని దెబ్బతియడమే వైసీపీ పనిగా పెట్టుకుందన్నారు. అధికారులను బెదిరించడానికి అక్రమ కేసుల విషయంలో మరోసారి కోర్టులో ప్రభుత్వం మొట్టికాయలు తినడం ఖాయమని హెచ్చరించారు. వైసీపీ అక్రమాలకు ఎదురొడ్డి పోరాడుతున్న ఉద్యోగులకు టిడిపి ఎప్పుడూ అండగా ఉంటుందని నారా లోకేష్ తెలిపారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com